Title Code:T/TG/2024/0625/0392/884

# వాయిస్ టుడే

www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com

జనగాత్రం - మననేత్రం

Follow

పేజీలు 10

శనివారం, మే 24, 2025

HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD

## మళ్లీ క్వారంటైన్ భయం...

హైదరాబాద్, విజయవాడ, మే 23

**కరోనా కొత్త వేరియంట్ నిజంగానే అంత భయానకమా..?**

**మళ్లీ క్వారెంటైన్ కష్టాలు తప్పవా..?**

**పరిస్థితి లాక్‌డౌన్‌కు దారితీస్తుందా?**

2వ పేజీలో



అనే భయాల కంటే ముందుగా గుర్తొచ్చేది కొవిడ్ బూస్టర్ వ్యాక్సిన్. కానీ.. బూస్టర్ వెయ్యించుకోవాలా వద్దా అనేది కూడా ఇప్పుడు ప్రపంచ సమస్యగా మారింది.



బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత.. పార్టీ అధినేత కేసీఆర్ కు లేఖ రాశారు. పార్టీలోని పరిస్థితులను ఇందులో ప్రస్తావించారు. కొన్ని పాజిటివ్ అంశాలను పేర్కొంటూనే.. మరికొన్ని లోపాలను సూటిగా ఎత్తి చూపారు. కవితరాసిన లేఖ బయటికి రావటంతో.. బీఆర్ఎస్ లో అసలేం జరుగుతోందన్న చర్చ హాట్ టాపిక్ గా మారింది.తెలంగాణ రాజకీయాల్లో సంచలన పరిణామం చోటు చేసుకుంది.

# కవిత వేరు కుంపటేనా

**హైదరాబాద్, మే 23, (వాయిస్ టుడే)**

బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత రాసినఓ లేఖ.. ఇప్పుడు హాట్ టాపిక్ గా మారింది. ఏకంగా పార్టీ అధినేత, తండ్రి అయిన కేసీఆర్ కే ఈ లేఖను సంధించారు. పార్టీలోని పరిస్థితులను వివరించే ప్రయత్నం చేశారు. కవిత తీరుపై రాజకీయవర్గాల్లోనే కాదు సొంతపార్టీలోనూ చర్చ జరుగుతోంది. పార్టీ పగ్గాల విషయంలోనే ఇదంతా జరుగుతుందా..? అన్న డిస్కషన్ కూడా తెరపైకి వస్తోంది. ఇప్పటివరకు పార్టీలో కేసీఆర్ తర్వాత... కేటీఆర్, హరీశ్ రావ్ అంతా తామైనడిపిస్తున్నారు. భవిష్యత్తులో వీరిలోనే ఒకరికి పార్టీ పగ్గాలు అప్పగించే అవకాశం లేకపోలేదు. ఈ విషయంలో కవితకు ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా..? అన్న విశ్లేషణలు వినిపిస్తున్నాయి. ఇదిలా ఉంటే కవిత కొత్త పార్టీ పెట్టే ఆలోచనలో కూడా ఉన్నారనే ఊహాగానాలు తెరపైకి వస్తున్నాయి. ఈ కోణంలోనే ఆమె.. ఇదంతా చేస్తున్నారనే వాదన కూడా వినిపిస్తోంది.ఓవైపు పాజిటివ్ అంశాలను ప్రస్తావిస్తూనే... మరోవైపు లోపాలనుసూటిగా చూపారు. ఇందుకు సంబంధించిన ఓ లేఖ బయటికి రావటంతో.. అసలు బీఆర్ఎస్ లో ఏం జరుగుతోంది..? కుటుంబ విభేధాలు తారాస్థాయికి చేరాయా..? మరేమైనా పరిణామాలు చోటు చేసుకోబోతున్నాయా..? వంటి అంశాలు తెరపైకి వస్తున్నాయి'మై డియర్ డాడీ' అంటూ ఎమ్మెల్సీ కవిత ఆరు పేజీల లేఖ రాసినట్లు తెలుస్తోంది. పాజిటివ్, నెగెటివ్ ఫీడ్ బ్యాక్ అంటూ వివరంగా లేఖ రాశారు.

(మిగతా 2వ పేజీలో)






# ఈడీ చిక్కుల్లో సీఎం రేవంత్ రెడ్డి

## విమర్శలు మొదలు పెట్టిన కేటీఆర్


**హైదరాబాద్, మే 23, (వాయిస్ టుడే)**

కాంగ్రెస్‌ను చికాకు పెడుతున్న కేసుల్లో నేషనల్ హెరాల్డ్ కేసు ఒకటి. ఇందులో నిందితులుగా రాహుల్ గాంధీ, సోనియా గాంధీతోపాటు మరో ఐదుగురు ఉన్నారు. ఇప్పుడు ఈ కేసులో తెలంగాణ ముఖ్యమంత్రికి కూడా భాగం ఉందని ఈడీ పేర్కొనడంతో సంచలనంగా మారుతోంది. దీంతో ప్రతిపక్షాలు కూడా విమర్శలు ఎక్కుపెడుతున్నాయి. నేషనల్ హెరాల్డ్ కేసులో గత నెలలోనే ఈడీ ఛార్జ్‌షీట్‌ను కోర్టుకు సమర్పించింది. ఇందులో సోనియాగాంధీ, రాహుల్ గాంధీతోపాటు ఐదుగుర్ని నిందితులుగా చేర్చింది. కానీ ఈ కేసులో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు పవన్ బన్సల్, చనిపోయిన నేత అహ్మద్ పటేల్ పేర్లు రావడం ఇప్పుడు సంచలనంగా మారుతోంది.యంగ్ ఇండియా సంస్థ ఏర్పాటు చేసి అసోసియేటెడ్ జర్నల్స్ లిమిటెడ్ ఆస్తులు కొట్టేయడానికి యత్నించారని ఈడీ ఆరోపిస్తోంది. ఈ ఆస్తుల విలువ దాదాపు రెండు వేల కోట్లు ఉంటుందని అంచనా

(మిగతా 2వ పేజీలో)

# ప్రపంచ వేదికపై భారతీయ సంస్కృతి..

## నీతా అంబానీ కీలక ప్రకటన



**ముంబై మే 23**

భారతీయ కళలను పరిక్షించడానికి రిలయన్స్ సంస్థ అధ్యక్షుడు ముఖేష్ అంబానీ సతీమణి నీతా అంబానీ "నీతా ముఖేష్ అంబానీ కల్చరల్ సెంటర్ (ఎన్ఎంఎసిసి)"ను 2023 మార్చి 31న ఏర్పాటు చేశారు. తాజాగా ఈ సంస్థ కీలక ప్రకటన చేసింది. న్యూయార్క్ నగరంలో "నీతా ముఖేష్ అంబానీ కల్చరల్ సెంటర్ ఇండియా వీకెండ్" కార్యక్రమాన్ని జరపనున్నట్లు పేర్కొంది. ఈ కార్యక్రమం సెప్టెంబర్ 12 నుంచి 14 వరకూ నిర్వహించనున్నారు. లింకన్ సెంటర్ ఫర్ ది పెర్ఫార్మింగ్ ఆర్ట్స్‌లో నిర్వహించే ఈ కార్యక్రమంలో సంగీతం, థియేటర్, ఫ్యాషన్, పంటకాలతో వివిధ భారతీయ కళారూపాలను ప్రపంచ వేదికపై ప్రదర్శించనున్నారు. ఈ ఇండియా వీకెండ్ మొదటి ఎడిషన్‌తో అంతర్జాతీయంగా ఓ మైలురాయి అరంగేట్రం చేయనుంది.మూడు రోజుల ఈ వేడుకలో 'ది గ్రేట్ ఇండియన్ మ్యూజికల్ : సివిలైజేషన్ టు నేషన్' ముఖ్యమైనది. ఇది భారతదేశంలోనే అతిపెద్ద థియేట్రికల్ ప్రొడక్షన్. ఇందులో దాదాపు 100 మందికి పైగా కళాకారులు ప్రదర్శన ఇవ్వనున్నారు. వీరిలో టోనీ, ఎమ్మీ అవార్డులు అందుకున్న వాళ్లు కూడా ఉన్నారు. ఈ కార్యక్రమం గురించి నీతా అంబానీ మాట్లాడుతూ.. భారతదేశపు అత్యుత్తమ కళలను ప్రపంచానికి ప్రదర్శించడమే ఎన్ఎంఎసిసి ప్రధాన లక్ష్యమని అన్నారు. న్యూయార్క్‌లో జరిగే ఈ మూడు రోజుల వేడుక తమ ప్రయాణంలో మొదటి అడుగు అవుతుందని పేర్కొన్నారు. ప్రతిష్టాత్మక లింకన్ సెంటర్‌లో ఈ కార్యక్రమం జరగడం.. అందులో మన గొప్ప సంస్కృతిని పంచుకోవడానికి ఉత్సహంగా ఉందని అన్నారు.

# కెసిఆర్ కుటుంబంలో కలహాలు అనేది పెద్ద డ్రామా

కెటిఆర్, హరీష్ రావు కలిసి కవిత పేరుతో లేఖ రాశారు
మంత్రి కోమటిరెడ్డి వెంకట రెడ్డి



**హైదరాబాద్, మే 23, (వాయిస్ టుడే)**

ఆర్టిఫిషియల్ లేఖను కూడా సరిగా రాయలేక పోయారని మంత్రి కోమటిరెడ్డి వెంకట రెడ్డి విమర్శించారు. లేఖకు, ఎమ్మెల్సీ కవితకు సంబంధమే లేదని కోమటిరెడ్డి తెలిపారు. బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసింట్ కెటిఆర్, మాజీ మంత్రి హరీష్ రావు కలిసి కవిత పేరుతో లేఖ రాశారని అన్నారు. కోమటి రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. లెటర్ ఆలోచన ఎలా వచ్చిందో, ఎక్కడ ప్లాన్ వేశారో తనకంతా తెలుసునని చెప్పారు. 20 లేదా 30 సీట్లలోనే బిఆర్ఎస్ పోటీ చేస్తుందని, బిఆర్ఎస్ వచ్చే ఎన్నికల్లో బిజెపితో కలుస్తుందని జోస్యం చెప్పారు. వందేళ్లయినా కెసిఆర్ కుటుంబం కలిసే ఉంటుందని, కెసిఆర్ కుటుంబంలో కలహాలు అనేది పెద్ద డ్రామా అని ఎద్దేవా చేశారు. కవిత గురించి ఆలోచించే సమయం తనకే లేదని, ఇక మా సిఎం రేవంత్ రెడ్డికి ఎక్కడ ఉంటుందని మంత్రి కోమటిరెడ్డి వెంకట రెడ్డి ప్రశ్నించారు. వరంగల్ లో కెసిఆర్ పెట్టిన సభ తాను ఒక్కడినే పెట్టగలనని కోమటి రెడ్డి ధీమా వ్యక్తం చేశారు.

# ఎర్రవల్లి లోని ఫాంహౌస్‌లో కేసీఆర్.. హరీశ్ కీలక మంతనాలు

ఎర్రవల్లిలో కేసీఆర్ తో భేటీ అయిన మాజీ మంత్రి హరీశ్ రావు

కాళేశ్వరం కమిషన్ నోటీసుల నేపథ్యంలో భేటీకి ప్రాధాన్యత.

15 రోజుల్లో విచారణకు రావాలని కమిషన్ ఆదేశం.



**గజ్వేల్**

బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌తో మాజీ మంత్రి హరీశ్ రావు సమావేశమయ్యారు. హరీశ్ రావు ఎర్రవల్లిలోని కేసీఆర్ నివాసానికి వెళ్లి ఆయనతో భేటీ అయ్యారు. కాళేశ్వరం ప్రాజెక్టు వ్యవహారంపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నుంచి నోటీసులు అందిన నేపథ్యంలో వీరిద్దరి మధ్య జరిగిన ఈ సమావేశానికి రాజకీయంగా ప్రాధాన్యత ఏర్పడింది.

కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించి పలు అంశాలపై విచారణ జరుపుతున్న జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ఇటీవల కేసీఆర్‌కు నోటీసులు జారీ చేసిన విషయం తెలిసిందే. కేసీఆర్‌తో పాటు మాజీ మంత్రి హరీశ్ రావు, ప్రస్తుతం బీజేపీ ఎంపీగా ఉన్న అప్పటి ఆర్థిక మంత్రి ఈటల రాజేందర్‌కు కూడా కమిషన్ నోటీసులు పంపింది. నోటీసులు అందుకున్న 15 రోజుల్లోగా కమిషన్ ఎదుట హాజరై వివరణ ఇవ్వాలని అందులో స్పష్టం చేశారు.

కాళేశ్వరం ఎత్తిపోతల పథకంలో భాగంగా నిర్మించిన మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల నాణ్యత, నిర్మాణంలో లోపాలు తదితర అంశాలపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ లోతుగా విచారణ జరుపుతోంది. కేసీఆర్ ముఖ్యమంత్రి గా ఉన్న సమయంలో ఈ ప్రాజెక్టు నిర్మాణం జరిగింది. ఆ ప్రభుత్వంలో హరీశ్ రావు నీటిపారుదల శాఖ మంత్రి గా కీలక బాధ్యతలు నిర్వర్తించగా, ఈటల రాజేందర్ ఆర్థిక మంత్రిగా వ్యవహరించారు ఈ క్రమంలోనే వీరికి కమిషన్ నోటీసులు జారీ చేసింది.

వాయిస్ టుడే
శనివారం,
మే 24, 2025

మొదటిపేజీ తరువాయి)

## ఈడీ చిక్కుల్లో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి

వేస్తున్నారు. ఈ యంగ్ ఇండియా సంస్థ ఏర్పాటులో చాలా మంది కాంగ్రెస్ నేతలు భాగమయ్యారని 2019-22 మధ్య విరాళాల రూపంలో డబ్బులు వసూలు చేశారని పేర్కొంది ఈడీ. పదవులు, ఇతర ప్రయోజనాలు ఎర చూపించి డబ్బులు వసూలు చేసినట్టు పేర్కొంది. అందులో అప్పటి పీసీసీ చీఫ్‌గా ఉన్న రేవంత్ రెడ్డి, పవన్ బన్సల్, అహ్మద్ పటేల్ భాగమయ్యారని తెలిపింది. పూర్తి స్థాయి విచారణ తర్వాత ఈ విషయాన్ని ఛార్జిషీట్‌లో పెట్టినట్టు ఈడీ వెల్లడించింది. ఈ కేసులో విచారణలో భాగంగా గతంలో సుదర్శన్‌రెడ్డి, షబ్బీర్ అలీ, అంజన్ కుమార్ యాదవ్, గీతారెడ్డి, గాలి అనిల్ కుమార్‌ను కూడా ఈడీ విచారించింది. ఇప్పుడు ఈడీ ఛార్జ్‌షీట్‌ను అస్త్రంగా మార్చుకుంటోంది బీఆర్ఎస్. ఈ విషయంపై కేటీఆర్ ట్వీట్ చేశారు. రేవంత్ రెడ్డి అవినీతి ఈడీ కేసుతో తేటతెల్లమైందని పేర్కొన్నారు." యంగ్ ఇండియా సంస్థకు విరాళాలు ఇస్తే పదవులు ఇప్పిస్తానని రేవంత్ రెడ్డి ప్రలోభ పెట్టినట్టు ఈడీ నమోదు చేసిన చార్జిషీట్‌తో సీఎం అవినీతి సామ్రాజ్యం బట్టబయలైంది. అధికారం కోసం ముఖ్యమంత్రి కాకముందే కాంగ్రెస్ పార్టీ పెద్దలకు వందల కోట్లు కట్టబెట్టిన వ్యవహారం కుండబద్దలు కొట్టినట్టైంది. వందల కోట్లతో మొదలైన రేవంత్ అవినీతి బాగోతం గత ఏడాదిన్నరలో సీఎం పదవిని అడ్డం పెట్టుకుని ఏకంగా వేల కోట్లకు చేరింది. దివ్యమైన తెలంగాణని దివాళా తీసి వేల కోట్లు కొల్లగొట్టడం వల్లే ఈడీ కేసులో రేవంత్ రెడ్డి అడ్డంగా ఇరుక్కుపోయారు. ఇప్పుడు రేవంత్ రెడ్డి %-% పొంగులేటి తరహాలో చీకట్లో బీజేపీ పెద్దల కాళ్లు పట్టుకుంటారా అంటూ అనుమానం వ్యక్తం చేశారు. ఈడీ, కేవలం చార్జిషీటులో పేరు పెట్టడం వరకే పరిమితం అవుతుందా ? లేక రేవంత్ రెడ్డిని విచారణను పిలిచి మొత్తం అవినీతి కుంభకోణాలను కక్కిస్తుందా ??" అని అనుమానం వ్యక్తం చేశారు. రాష్ట్ర కాంగ్రెస్‌లో రోజురోజుకూ పేట్రేగిపోతున్న అంతర్గత కుమ్ములాటలతో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ పూర్తిగా కకావికలమైందన్నారు కేటీఆర్. పెరిగిపోతున్న తిరుగుబాట్లతో సీఎం కుర్చీ ఎప్పుడూ కూలిపోతుందో అనే భయం రేవంత్ రెడ్డిని అడుగడుగునా వెంటాడుతోందని విమర్శించారు. ఏం చేయాలో తెలియని దిక్కుతోచని పరిస్థితిని ఎదుర్కొంటున్న కాంగ్రెస్, ముఖ్యమంత్రి.. అటెన్షన్ డైవర్షన్ కోసం రోజురోజుకూ చేస్తున్న చిల్లర చేష్టలు, కొత్త కుట్రలకు తెరపడినట్టేనని అభిప్రాయపడ్డారు. సీఎం రేవంత్ కు పిల్లనిచ్చిన మామ సూదిని పద్మారెడ్డియే స్వయంగా కాళేశ్వరంలో అవినీతి జరగలేదనడంతో ముఖ్యమంత్రికి, కాంగ్రెస్ పార్టీ ఫ్యూజులు ఒక్కసారిగా ఎగిరిపోయినట్టు అయిందన్నారు కేటీఆర్. కమీషన్లు లేనిదే ప్రభుత్వంలో ఒక్కటంటే ఒక్క ఫైలు కదలడం లేదని స్వయంగా కేబినెట్ మంత్రి కొండా సురేఖ కుండబద్దలు కొట్టడంతో కాంగ్రెస్ నిర్వాకాలన్నీ వరుసగా వెలుగుచూస్తున్నాయని తెలిపారు. 30 శాతం పర్సెంటేజీలు ఇవ్వనిదే సొంత ప్రభుత్వంలో పనులు కావడం లేదని సాక్షాత్తూ కాంగ్రెస్ ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి ఆ పార్టీ బట్టలిప్పడంతో కాంగ్రెస్ నిజస్వరూపం బయటపడిందని ఘాటు వ్యాఖ్యలు చేశారు. నాలుగు కోట్ల ప్రజల ముందు ముఖ్యమంత్రి అవినీతి బాగోతం బట్టబయలు కావడంతో కుడితిలో పడిన ఎలుకలా కాంగ్రెస్ పార్టీ కొట్టుకుంటోందని ఎద్దేవా చేశారు కేటీఆర్. పచ్చని రాష్ట్రంలో చిచ్చుపెట్టడమే కాకుండా వేల కోట్ల ప్రజాధనాన్ని లూటీచేస్తూ, పేదల జీవితాలతో చెలగాటమాడుతున్న ముఖ్యమంత్రి పాపం పండింది... చివరికి ధర్మం గెలుస్తుందని అభిప్రాయపడ్డారు

## 29బీఆర్ఎస్, బీజేపీది లోపాయికారి ఒప్పందం

**మంత్రి పొన్నం ప్రభాకర్**

**కరీంనగర్**

కవిత నేరుగా పార్టీ అధ్యక్షుడిని విమర్శలు చేశారు.. 2001 నుండి పార్టీలో ఉన్నవారిని ఎందుకు మాట్లాడడానికి అవకాశం ఇవ్వలేదు, బీజేపీ పై సరైన విమర్శలు ఎందుకు చేయలేదు అని ప్రశ్నించారు. దీనిపై పార్టీ అధ్యక్షుడు కేసీఆర్,వర్కింగ్ ప్రెసిడెంట్,కేటీఆర్ హరీష్ రావు లు ఎందుకు మాట్లాడడం లేదని మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రశ్నించారు. శుక్రవారం అయన మీడియాతో మాట్లాడారు.

గతంలో తెలంగాణ సగటు మనిషికి ఉన్న అనుమానం, కాంగ్రెస్ పార్టీ చేస్తున్న ఆరోపణలకు బలీయంగా నిజ నిర్ధారణ జరిగే విధంగా కవిత లేఖ ఉంది. కవిత అడిగిన ప్రశ్న కాంగ్రెస్ పార్టీ ,బీఆర్ఎస్ పార్టీలోని కొంత మంది బీజేపీ తో ఎందుకు స్నేహపూర్వకంగా ఉంటున్నారు. గతంలో 10 సంవత్సరాలు కేంద్రంలో బీజేపీ తో బీఆర్ఎస్ %౦% ఎందుకు స్నేహంగా ఉన్నారు అని కాంగ్రెస్ అడిగితే రాజకీయం అన్నారు. ఇంత పెద్ద ఎత్తున కేంద్రం రాష్ట్రానికి అన్యాయం చేస్తున్న దేశ వ్యాప్తంగా బీజేపీ ప్రభుత్వం తప్పు చేస్తున్న కేసీఆర్ ఎందుకు ప్రశ్నించడం లేదని కాంగ్రెస్ అడిగితే రాజకీయం అన్నారు. ఈరోజు కవిత అడుగుతున్నారు దానికి జవాబు చెప్పాలి. ప్రజాస్వామ్యానికి అవకాశం లేని పార్టీ బీఆర్ఎస్ ..సొంత పార్టీ అధ్యక్షుడు కూతురు సామాన్య కార్యకర్తలకు కలవడం లేదు..ప్రజలకు అందుబాటులో ఉండడం లేదు..కార్యకర్తల కష్టాలు పంచుకోవడం లేదు.. అంతపెద్ద సభలో 2001 నుండి పార్టీ లో ఉన్న సీనియర్ లకు మాట్లాడే అవకాశం ఇవ్వలేదు అని లేఖ లో లేవనేతిన అంశాలపై పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ,పార్టీ ట్రబుల్ షూటర్ అని చెప్పే హరీష్ రావు , అద్యక్షుడు కేసీఆర్ సమాధానం చెప్పాలి. మేము ముందు నుండి చెప్తున్నాం బీజేపీ బీఆర్ఎస్ వేరువేరు కాదు.. ఢిల్లీలో దోస్తీ గల్లీలో కుస్తీ లాగా వ్యవహరిస్తున్నారు.. దీనికి కవిత రాసిన లేఖ ఆధారం. బీజేపీ నాయకత్వం కూడా సమాధానం చెప్పాలి.

బీజేపీ తో లోపాయికారి ఒప్పందం ఉంది. మొన్న హైదరాబాద్ స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి నామినేషన్ వేస్తే బీఆర్ఎస్ మద్దతు ఇస్తామని చెప్పారు.. బీజేపీ లో ఉన్న బీఆర్ఎస్ వ్యతిరేకులు.. లో ఉన్న బీజేపీ వ్యతిరేకులు అలాంటి అవకాశం ఇవ్వలేదు.. వారి రహస్య ఒప్పందం అమలు జరగలేదు. ఇది ఆ ఒక్కరోజే కాదు పార్లమెంట్ ఎన్నికల్లో చేతులెత్తేసి పార్టీని బీజేపీ కి సరెండర్ చేశారు..ఆరోజు మేము మాట్లాడితే రాజకీయ విమర్శలు అన్నారు. కవిత నేరుగా అడుగుతున్నారు బీజేపీ ప్రత్యామ్యం అని ఎదుగుతున్న సందర్భంలో మనమే సరెండర్ చేస్తున్నాం అని అడుగుతున్నారు. బీజేపీ నాయకత్వం ,బీఆర్ఎస్ స్పందించాలి. బీజేపీ అధ్యక్షుడు గా బండి సంజయ్ ఉన్నప్పుడు బీఆర్ఎస్, బిజెపి రాజకీయ అగ్రిమెంట్ ప్రకారం కేసీఆర్ సూచన మేరకే కిషన్ రెడ్డి అధ్యక్షుడు అయ్యారు. కిషన్ రెడ్డి కేసీఆర్ ప్రతిపాదించిన అద్యక్షుడు కాదా.. అని కేసీఆర్ బీజేపీ స్పందించాలి. దేశ బడ్జెట్ లో తెలంగాణ కు రూపాయి ఇవ్వకపోతే , విభజన హామీలు అమలు కాక,సీలేరు ప్రాజెక్ట్ ఎత్తుకుపోతే ఎందుకు మౌనంగా ఉన్నారు.. రాష్ట్ర ప్రజలకు చెప్పాలి. దానినీ డైవర్షన్ చేయడానికి కేటీఆర్ చిట్ చాట్ చేశారు. నేషనల్ హెరాల్డ్ పత్రిక పై ఈడి పేరుతో వేధింపులు జరుపుతున్న కేసు. ఇది బీజేపీ వేధింపు కార్యక్రమమని అన్నారు.

## రాష్ట్రాభివృద్ధి కోసం కేంద్రంతో కలిసి పనిచేస్తా: సిఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్ మే 23**

కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి పనిచేస్తేనే అభివృద్ధి సాధ్యమని సిఎం రేవంత్ రెడ్డి తెలిపారు. సంగారెడ్డిలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవం చేశారు. అనంతరం పస్తాపూర్ బహిరంగ సభలో సిఎం పాల్గొన్నారు. సభలో మంత్రులు కొండా సురేఖ, దామోదర, ఎంపి సురేష్ షెట్కార్ పాల్గొన్నారు. జిల్లా మహిళా సంఘాలు తయారు చేసిన స్టాళ్లను పరిశీలించారు. మీడియాతో ఆయన మాట్లాడుతూ.. ఈ ప్రభుత్వం రాష్ట్రానికి రూ.3 లక్షల కోట్ల పెట్టుబడులు తెచ్చిందని, గత సిఎం కేంద్రం మీద అలిగి ఫామ్ హౌస్ లో పడుకున్నారని ఎద్దేవా చేశారు. చెరువు మీద అలిగితే ఎవరికి నష్టం.. మనకే కదా? అని అన్నారు. రాష్ట్రాభివృద్ధి కోసం కేంద్రంతో కలిసి పనిచేస్తానని చెప్పారు. ప్రతిపక్ష నేత అసెంబ్లీకి రావాలని.. సలహాలు ఇవ్వాలని సూచించారు. ప్రతిపక్ష నేత 40 ఏళ్ల అనుభవం ఉపయోగించి సలహాలు ఇవ్వాలని కోరారు. సిఎం పదవి దక్కలేదని అసెంబ్లీకి రాకుంటే ఎలా? అని ప్రశ్నించారు. ప్రతిపక్ష నేత అసెంబ్లీకి రాకుంటే.. ప్రజలే చూసుకుంటారని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.

# కవిత వేరు కుంపటేనా

(మొదటిపేజీ తరువాయి)

ఎల్కతుర్తి సభ గురించి ఇందులో పలు అంశాలను ప్రస్తావించారు. ఓ రకంగా సభ నిర్వహణ తీరుపై అసంతృప్తి ని వ్యక్తం చేశారు. సభా వేదికపై పార్టీ సీనియర్ నాయకులు మాట్లాడి ఉండాల్సిందని అభిప్రాయపడ్డారు. పార్టీ ఆవిర్భావం నుంచి అండగా నిలిచిన నాయకులు, ధూంధాం కార్యకర్తలు ప్రసంగించి ఉంటే.. అది శ్రేణుల్లో మరింత ఉత్సాహాన్ని నింపి ఉండేదన్నారు. పార్టీ లీడర్స్‌కు యాక్సెస్ ఇవ్వడం లేదంటూ కవిత తన లేఖ ద్వారా కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లారు. బీజేపీపై 2 నిమిషాలే మాట్లాడడంతో అనుమానాలు బలపడుతున్నాయని.. బీజేపీ వల్ల తాను కూడా చాలా ఇబ్బందిపడ్డాను అని గుర్తు చేశారు. సభా వేదిక నుంచి బీజేపీని టార్గెట్ చేసి ఉంటే బాగుండేదని అభిప్రాయపడ్డారు. ఇటీవల జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పోటీ చేయకుండా బీజేపీకి మద్దతు ఇచ్చిందనే సందేశాన్ని కాంగ్రెస్ పార్టీ ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లిందని.. ఇది పార్టీకి ప్రతికూలంగా మారిందని కవిత గుర్తు చేశారు. వక్ఫ్ బిల్లుపై మాట్లాడి ఉంటే బాగుండేదని.. బీసీలకు 42 శాతం కోటా అంశం విస్మరించినట్లు కవిత తన లేఖలో గుర్తు చేశారు. ఎస్సీ వర్గీకరణపై కూడా మాట్లాడలేదని చెప్పారు. ప్రస్తుత రాజకీయ పరిణామాలను సమర్థవంతంగా ఎదుర్కోవడానికి కీలక నిర్ణయాలు తీసుకోవాల్సిన అవసరం ఉందని అభిప్రా యపడ్డారు. పార్టీకి నిర్దిష్టమైన కార్యక్రమాలు, మార్గదర్శకాలు అవసరమని అంతా భావించారని కానీ వరంగల్ సభలో అలాంటి స్పష్టత కొరవడిందని ప్రస్తావించారు. తెలంగాణ తల్లి విగ్రహం మార్చడం, తెలంగాణ గీతం విషయం వంటి అంశాలను కూడా ఇందులో పేర్కొన్నారు. ప్రస్తుతం అమెరికా పర్యటనలో కవిత ఉన్నారు. ఆమె విదేశాల్లో ఉంటున్న సమయంలో లేఖ బయటికి రావటంతో బీఆర్ఎస్ పార్టీ నేతలు, శ్రేణులు ఉలికిపాటుకు గురవుతున్నారు. అసలు పార్టీలో ఏం జరుగుతోందని చర్చించుకున్నారు. అధికారం కోల్పోయిన తర్వాత కొద్దిరోజుల్లోనే బీఆర్ఎస్ పార్టీ మళ్లీ లైన్ లోకి వచ్చింది. పార్లమెంట్ ఎన్నికల్లో ఖాతా కూడా తెరవలేకపోయిన ఆ పార్టీ.. ఆ తర్వాత ఒక్కో కార్యక్రమాన్ని తీసుకుంటే ప్రజల్లోకి వెళ్లే ప్రయత్నాలను బలంగా చేసింది. ఈ విషయంలో సక్సెస్ అవుతూనే వచ్చింది. ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ఏ చిన్న అవకాశాన్ని కూడా చేజారనివ్వకుండా సద్వినియోగం చేసుకున్నట్లు కనిపించింది. కట్ చేస్తే పార్టీ రజతోత్సవ సభను బీఆర్ఎస్ ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. నాలుగైదు నెలలుగా కసరత్తు చేయగా ఏప్రిల్ లో సభను నిర్వహించింది. భారీ స్థాయిలో జనసమీకరణ చేయటంతో సభ గ్రాండ్ సక్సెస్ అయింది. అయితే సభ తర్వాతఅనేక అంశాలు తెరపైకి వస్తున్నాయి. నిజానికి సభ ఏర్పాట్ల బాధ్యతలను ముందుగా హరీశ్ రావుకు అప్పగించారు. దీంతో ఆయన పలుమార్లు క్షేత్రస్థాయిలో కూడా పర్యటించారు. సభ కోసం స్థలాలను కూడాపరిశీలించారు. అయితే ఉన్నట్టుండి హరీశ్ బాధ్యతల నుంచి తప్పుకున్నారు. ఆ తర్వాత కేటీఆర్ సీన్ లోకి వచ్చారు. అయితే హరీశ్ రావును తప్పించారా..? లేక తప్పుకున్నారా..? అన్న చర్చ గట్టిగా జరిగింది. ఇకరజతోత్సవ సభ వేదికపై కేవలం కేసీఆర్, కేటీఆర్ ఫోటోలను మాత్రం



ప్రదర్శించారు. కేటీఆర్ కు పార్టీ నాయకత్వ బాధ్యతలను అప్పగించే కోణంలోనే ఇదంతా జరుగుతుందా..? అన్న చర్చ జోరుగా తెరపైకి వచ్చింది. నిజానికి కూడా వేదికపై ఏ ఇతర నాయకుల ఫోటోలకు కూడా అవకాశం కల్పించలేదు. అంతేకాదు పార్టీ వేదికపై కేవలం కేసీఆర్ మాత్రమే మాట్లాడారు. ఏ ఒక్క నాయకుడికి కూడా అవకాశం ఇవ్వలేదు. కొంతకాలంగా బీఆర్ఎస్ పార్టీలో ఎమ్మెల్సీ కవిత తీరు కూడా చర్చనీయాంశంగా మారింది. బీసీ అజెండాతో పలు కార్యక్రమాలను నిర్వహిస్తూ ముందుకెళ్తున్నారు. బీఆర్ఎస్ పార్టీ జెండా కాకుండా. కవిత కేంద్రంగానే ఇదంతా నడుస్తోంది. జిల్లా పర్యటనలు చేస్తూ తమ మార్క్ ను చూపించే ప్రయత్నం చేస్తున్నారు. ఇటీవలే మే డే కార్యక్రమంలో పాల్గొన్న ఆమె కొన్ని సీరియస్ కామెంట్స్ చేసింది భౌగోళిక తెలంగాణ మాత్రమే సాధించుకున్నాం. సామాజిక తెలంగాణ సాధించుకోలేకపోయాం. భూమి ఉన్న వాళ్లకే పంట పెట్టుబడి సాయం ఇచ్చాం. కానీ ఏమీ లేనివాళ్లకు ఏం చేయలేకపోయాం" అంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. సరిగ్గా ఈ వ్యాఖ్యలను ప్రత్యర్థి రాజకీయ పార్టీలు అస్త్రంగా మలుచుకున్నాయి. గత పదేళ్ల పాటు అధికారంలోకి ఉన్నది బీఆర్ఎస్ పార్టీనే కదా సామాజిక తెలంగాణ దిశగా ఎందుకు అడుగులు వేయలేకపోయారంటూ ప్రశ్నలు ఎక్కుబెట్టారు. అంతేకాదు రైతుబంధు విషయంలో పలు ప్రశ్నలను సంధించారు. కవిత వ్యాఖ్యలను సొంత పార్టీ నేతలు కూడా సమర్థించుకోలేని పరిస్థితి ఏర్పడినట్లు అయింది. దీంతో ఆమె చేసిన వ్యాఖ్యలు పార్టీలోనూ చర్చనీయాంశంగా మారిపోయాయి. ఇటీవలే మీడియాతో మాట్లాడిన కవిత తనపై కుట్రలు చేస్తున్నారంటూ కూడా మాట్లాడారు. వాళ్లెవరో తనకు తెలుసని%ౌ% టైమ్ వచ్చినప్పుడు బయటపెడతానంటూ వార్నింగ్ కూడా ఇచ్చారు. తనపై జరుగుతున్న దుష్ప్రచారాన్ని ఖండించాల్సిన బాధ్యత పార్టీపై కూడా ఉందంటూ ఆవేదనను వ్యక్తపరిచేలా మాట్లాడారు. అయితే కవిత.. పార్టీలోని ఓ కీలక నేతను ఉద్దేశించి ఈ వ్యాఖ్యలు చేసినట్లు తెలుస్తోంది. ఇదే విషయాన్ని పార్టీ అధినేత కేసీఆర్ దృష్టికి కూడా తీసుకెళ్లారంట..!ఎమ్మెల్సీ కవిత తీరు చూస్తుంటే పార్టీలోని పరిస్థితులపై ఆమె తీవ్రమైన అసంతృప్తితో ఉన్నారనే విశ్లేషణలు వ్యక్తమవుతున్నాయి. ఇటీవలే ఆమె చేసిన కొన్ని వ్యాఖ్యలే ఇందుకు బలం చేకూరుస్తున్నాయని చెప్పొచ్చు. పార్టీ నుంచి తనని సైడ్ చేస్తున్నారనే భావన ఆమెలో బలంగా ఉన్నట్లు కనిపిస్తోంది. పార్టీలో తన ప్రియారిటీని తగ్గించే పరిణామాలు కనిపిస్తున్నాయనే భావనలో కూడా కవిత ఉన్నట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలోనే .ఆమ సొంతగా పలు కార్యక్రమాలను చేపడుతున్నట్లు అభిప్రాయాలు వినిపిస్తున్నాయి. పూలే విగ్రహ ఏర్పాటు, బీసీలకు రిజర్వేషన్లు, మహిళా రిజర్వేషన్ల వంటి పలు అంశాలపై కవిత ప్రధానంగా పోరాడుతున్నారు. దీక్షలతో పాటు పలు కార్యక్రమాలను కూడా చేపట్టారు. అంతేకాదు జిల్లాల పర్యటనలు కూడా చేస్తున్నారు. మరోవైపు జాగృతితో పాటు అనుబంధ సంఘాలను కూడా బలోపేతం చేస్తున్నారు. ఇటీవలనే జాగృతి అనుబంధ సంఘాలకు కొత్త కమిటీలను కూడా ప్రకటించారు. మొత్తంగా తన కార్యక్రమాలకు మరింత పదును పెట్టే దిశగా కవిత అడుగులు వేస్తున్నారు. నిజానికి ప్రస్తుతం బయటికి వచ్చిన లేఖ ఎల్కతుర్తి సభ తర్వాత కవిత. కేసీఆర్ కు రాసినట్లు తెలుస్తోంది. మొత్తంగా కవిత రాసిన లేఖ వ్యవహారం బీఆర్ఎస్ లోనే కాదు రాజకీయవర్గాల్లోనూ సంచలనంగా మారింది. ఈ లేఖ వ్యవహారం పార్టీ అంతర్గత సమస్య వరకే ఉంటుందా..? లేక సరికొత్త రాజకీయ పరిణామాలకు దారి తీస్తుందా? అనేది చూడాలి!

## మళ్లీ క్వారంటైన్ భయం...

**హైదరాబాద్, విజయవాడ, మే 23**

**కరోనా కొత్త వేరియంట్ నిజంగానే అంత భయానకమా..?**

**మళ్లీ క్వారెంటైన్ కష్టాలు తప్పవా..?**

**పరిస్థితి లాక్‌డౌన్‌కు దారితీస్తుందా?**

అనే భయాల కంటే ముందుగా గుర్తొచ్చేది కొవిడ్ బూస్టర్ వ్యాక్సిన్. కానీ.. బూస్టర్ వెయ్యించుకోవాలా వద్దా అనేది కూడా ఇప్పుడు ప్రపంచ సమస్యగా మారింది. ఔను.. కోవిడ్ వ్యాక్సినేషన్‌తో గుండెపోటు వచ్చే ఛాన్సుందట. ఐదేళ్ల కిందట ప్రపంచాన్ని కుదిపేసిన పీడకల కొవిడ్-19.. నేను బతికే ఉన్నా అంటూ అడపాదడపా హెచ్చరిస్తూనే ఉంది. వారం రోజులుగా ఆసియన్ కంట్రీస్‌లో టెర్రర్ పుట్టిస్తోంది. మనదాకా రాలేదుగా అనుకుంటుండగానే భారత్‌లో పాజిటివ్ కేసుల సంఖ్య అమాంతం పెరుగుతూ.. కొవిడ్ భయాన్ని మళ్లీ పరిచయం చేస్తోంది. ప్రస్తుతం మన దేశంలో 250కి పైగా యాక్టివ్ కేసులున్నాయి. కేరళ, తమిళనాడు, మహారాష్ట్రలో పాజిటివ్ కేసుల సంఖ్య పెరుగుతోంది. గతంలోలాగే ఈ సీజన్‌లో కూడా కొవిడ్ ఫియర్‌లో కేరళ రాష్ట్రమే ముందుంది. ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.. ఎటువంటి పరిస్థితికైనా సిద్ధమవ్వాలని అని స్వయానా కేరళ ఆరోగ్య మంత్రే హెచ్చరించారు. పాండిచ్చేరి, ఢిల్లీ, గుజరాత్, రాజస్థాన్, సిక్కిం, హర్యానా, కర్ణాటక, పశ్చిమబెంగాల్ రాష్ట్రాలు సైతం అటెన్షన్ మోడ్‌లోకి వచ్చేశాయి. తెలుగురాష్ట్రాల్ని కూడా ఎలర్ట్ చేసింది కొవిడ్ ఫియర్. పొరుగు రాష్ట్రాల్లో కేసుల సంఖ్య పెరగడంతో స్పెషల్ అడ్వైజరీ జారీ చేసింది ఆంధ్రప్రదేశ్ ఆరోగ్య శాఖ. వీలైనంతవరకు పార్టీలు, ఫంక్షన్లు, ప్రార్థనలకు దూరంగా ఉండాలి. రైల్వే స్టేషన్, బస్ స్టాండ్, ఎయిర్‌పోర్ట్‌ల్లో మాస్క్ వేసుకోవడం భౌతిక దూరం పాటించడం తప్పనిసరి. 60 ఏళ్లు పైబడిన వాళ్లు, గర్భవతులు ఇంట్లోంచి బైటికి రావద్దు. తరచూ చేతులు కడుక్కోవాలి, జ్వరం, దగ్గు, గొంతు నొప్పి వంటి లక్షణాలు ఉంటే వెంటనే కోవిడ్ టెస్ట్ చేయించుకోవాలి. అనారోగ్యంగా ఉంటే బైటకు వెళ్లకండి.. అని సూచించింది ఏపీ హెల్త్ డిపార్ట్‌మెంట్. పరీక్షల కోసం ల్యాబ్స్ సిద్ధంగా ఉంచాలని జిల్లా వైద్యాధికారుల్ని అప్రమత్తం చేసింది కూడా. ఈ ఏడాది జనవరిలో మహారాష్ట్ర కోవిడ్ సంబంధిత సమస్యలతో ఇద్దరు మరణించారు. వీళ్లకు మిగతా అనారోగ్య



సమస్యలు కూడా ఉండడంతో అప్పట్లో తేలిగ్గా తీసుకున్నాయి ప్రభుత్వాలు. ఇప్పుడు కూడా మిగతా ఆసియా దేశాలతో పోలిస్తే భారత్‌లో ఆందోళన పడాల్సిన పనే లేదు. ఎందుకంటే.. ఒక్క హాంకాంగ్‌లోనే 30మందికి పైగా చనిపోయారు. థాయ్‌లాండ్‌లో ఏప్రిల్ నుంచే కొవిడ్ టెర్రర్ ఉంది. ఒక్క బ్యాంకాక్‌లోనే ఆరువేల కేసులు నమోదయ్యాయి. మన దేశపు జనాభాతో పోలిస్తే ప్రస్తుతమున్న కేసుల సంఖ్య చాలా తక్కువ. అంతమాత్రాన కరోనా ఉనికి లేదని ఊపిరి పీల్చుకోడానికి లేదు. ఎందుకంటే.. టెస్టుల సంఖ్యను బట్టే కేసుల సంఖ్య ఆధారపడి ఉంటుంది. కొవిడ్ సంకేతాలు కనిపించగానే టెస్టుల కోసం క్యూ కట్టే పరిస్థితి ఇంకా మన దేశంలో లేదు. ఇప్పుడు సర్క్యులేషన్‌లో ఉన్న వైరస్.. ఒమిక్రాన్ ఫ్యామిలీలోని జేఎన్1 అనే వేరియంట్ నుంచి వచ్చిన సబ్‌వేరియంట్. ఒరిజినల్ వైరస్‌తో పోలిస్తే, దీని తీవ్రత చాలాచాలా తక్కువ. థర్డ్ వేవ్‌లో వచ్చిన ఒమిక్రాన్ వేరియంటే అప్పట్లో పెద్దగా ప్రభావం చూపలేదు. తాజా వేరియంట్‌తో పెద్దగా భయపడాల్సిన అవసరం లేనట్టే..! 100 మందికి వైరస్ సోకితే ఐదుగురు కూడా ఆస్పత్రిలో చేరే అవసరం రాదు. కానీ.. కొవిడ్ ఉనికి తీవ్రతను బట్టి దేశాలన్నీ వ్యాక్సిన్లు అందుబాటులో ఉంచుకోవాలన్నదీ ప్రపంచ ఆరోగ్య సంస్థ గైడ్‌లైన్. అందుబాటులో ఉన్నంత మాత్రాన బూస్టర్ వ్యాక్సిన్ వేసుకోవచ్చా..? అనేది కొత్తగా పుట్టిన భయం. ఫుడ్ అండ్ డ్రగ్ అడ్మినిస్ట్రేషన్ %ఖీణూ%.. కొవిడ్ వ్యాక్సిన్ రెగ్యులేషన్స్‌ని మార్చేసింది. 65 ఏళ్లు పైబడినవాళ్లు మాత్రమే బూస్టర్ షాట్స్ తీసుకోడానికి అర్హులని తేల్చింది. ఇంతకంటే భయపెట్టే విషయం ఏంటంటే.. వ్యాక్సినేషన్ తర్వాత గుండెసంబంధిత వ్యాధులు రావొచ్చని హెచ్చరిస్తోంది %ఖీణూ%. ఈ మేరకు లేబుల్ మీద వార్నింగ్ ఇవ్వాలని వ్యాక్సిన్ తయారీ కంపెనీలను ఆదేశించింది కూడా. సో.. బూస్టర్ వ్యాక్సిన్ వేసుకుందాం.. కొవిడ్ బారిన పడకుండా తప్పించుకుందాం అని ఆశపడితే గుండెపోటుకు దొరికిపోయే ఛాన్సు ఉంది. తస్మాత్ జాగ్రత్త..!



## ఒక్క రోజే స్వామిని దర్శించుకున్న 63 వేల మంది

**తిరుమల, మే 23**

తిరుమలలో గురువారం నాడు రికార్డు స్థాయిలో శ్రీవారి భక్తులకు దర్శించుకున్నట్లు టీటీడీ తెలిపింది. 'వేసవి రద్దీతో తిరుమలలో గత వారం రోజులుగా భక్తుల తాకిడి పెరిగింది. సాధారణంగా గురువారం ఉదయం తిరుప్పావడ సేవ, సాయంత్రం పూలంగి సేవ ఉన్న కారణంగా భక్తులకు దర్శన సాధారణంగా రెండు మూడు గంటలు పైగా తగ్గుతుంది. గురువారం నాడు సాధారణంగా కేవలం 62 నుండి 63 వేల మంది భక్తులు మాత్రమే శ్రీవారిని దర్శించుకుంటారు. అయితే అదనపు ఈవో సీహెచ్ వెంకయ్య చౌదరి నేతృత్వంలో.. తిరుమలలోని అన్ని విభాగాలను ఎప్పటికప్పుడు సమన్వయ పరుస్తూ, దాదాపు పదివేల మందికి పైగా భక్తులకు దర్శనం ఇవ్వడం జరిగింది. ఈ కారణంగా తొలిసారి గురువారం నాడు 72,579 మంది శ్రీవారిని దర్శించుకున్నారు. ఇందుకు అదనపు ఈవో విశేష కృషి చేసిన అన్ని విభాగాల సిబ్బందిని అభినందించారు. అన్ని విభాగాల సమన్వయంతో సాధ్యమైంది' అంటూ ఒక ప్రకటనను విడుదల చేశారు. తిరుమలలో భక్తుల రద్దీ పెరగడంతో టీటీడీ అదనపు ఈవో సీహెచ్ వెంకయ్య చౌదరి శుక్రవారం వేకువజామున దర్శన క్యూలైన్లలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. కృష్ణతేజ విశ్రాంతి భవనం వద్ద క్యూలైన్లలో శ్రీవారి సేవకులు పంపిణీ చేస్తున్న అన్న ప్రసాదాలు, పాలు, తాగునీటిపై ఆరా తీసి టీటీడీ కల్పిస్తున్న సౌకర్యాలపై భక్తుల నుండి అభిప్రాయాలు తెలుసుకున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ ఆకస్మిక తనిఖీల్లో అదనపు ఈవో వెంట డిప్యూటీ ఈవో (హెల్త్) శ్రీ సోమన్ నారాయణ ఉన్నారు' అని టీటీడీ తెలిపింది. మరోవైపు టీటీడీ అనుబంధంగా ఉన్న చిత్తూరు జిల్లా కలిగిరి కొండ శ్రీ కలిగిరి వేంకటేశ్వరస్వామి వారి ఆలయంలో జీర్ణోద్ధరణ అష్టబంధన సంప్రోక్షణ మే 23 నుంచి 28వ తేదీ వరకు ఆగమోక్తంగా నిర్వహించనున్నారు.. శ్రీ కలిగిరి వేంకటేశ్వరస్వామి వారి ఆలయంలో జీర్ణోద్ధరణ కార్యక్రమంలో భాగంగా మే 24వ తేదీ ఉదయం 09 గం.ల నుండి 12 గం.ల వరకు యాగశాల వాస్తు, అకల్మషహోమం, రక్షాబంధనం, సాయంత్రం 06 నుండి 8.30 గం.ల వరకు అగ్ని ప్రతిష్ట, కళాకర్షణ, ఉక్త హోమాలను నిర్వహించనున్నారు. మే 25వ తేదీ ఉదయం 09 గం.ల నుండి 12 గం.ల వరకు పంచగవ్యాదివాసం, క్షీరాధి వాసం, యాగశాల వైదిక కార్యక్రమాలు, హోరతి , సాయంత్రం 06 గం.ల నుండి 8.30 గం.ల వరకు యాగశాల వైదిక కార్యక్రమాలు, హారతి జరుగనుంది' అని తెలిపారు.'మే 26వ తేదీ ఉదయం 09 గం.టల నుండి 12 గం.ల వరకు యాగశాల వైదిక కార్యక్రమాలు, రత్నన్యాసం, ధాతున్యాసం, విమాన శిఖర స్థాపన, బింభస్థాపన, అష్టబంధన, ద్రహ్యారాధన సమర్పణ, హారతి, సాయంత్రం 06గం.ల నుండి 8.30 గం.ల వరకు యాగశాల వైదిక కార్యక్రమములు, హారతిని నిర్వహించనున్నారు. మే 27వ తేదీన ఉదయం 09 గం.ల నుండి 12 గం.ల వరకు యాగశాల వైదిక కార్యక్రమాలు, బింభవాస్తు, చతుర్ధశ నవకలశ స్థాపన, కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం, హారతి, సాయంత్రం 06 నుండి 8.30 గం.ల వరకు మహాశాంతి హోమాలు, పూర్ణాహుతి, మహాశాంతి తిరుమంజనం, శయనాది వాసం, హోత్ర ప్రశంసనము, విశేష హోమాలు జరుగనున్నాయి' అని టీటీడీ తెలిపింది.

# ఇందిరమ్మ తరహాలో రేవంత్ పాలన

**కాంగ్రెస్ హయాంలో వేగంగా ఉమ్మడి మెదక్ జిల్లా అభివృద్ధి..**

**నీలం మధు ముదిరాజ్..**

**మంత్రులు ఎమ్మెల్యేలతో కలిసి ముఖ్యమంత్రి జహీరాబాద్ పర్యటనకు హాజరు..**

**హెలిప్యాడ్ వద్ద పుష్పగుచ్ఛం ఇచ్చి స్వాగతం పలికి బస్వేశ్వర విగ్రహం, కేంద్రీయ విద్యాలయం, బహిరంగ సభలకు హాజరైన నీలం..**



వాయిస్ టుడే న్యూస్ పటాన్ చెరు: మెదక్ పార్లమెంట్ సభ్యురాలిగా పనిచేసిన మాజీ ప్రధాని ఇందిరాగాంధీ ఉమ్మడి మెదక్ జిల్లా అభివృద్ధికి బాటలు వేస్తే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఆ ప్రగతిని మరింత ముందుకు తీసుకొని వెళుతుందని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు.

సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గం లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటనను పురస్కరించుకొని ఆ య కార్యక్రమాలలో మంత్రులు దామోదర రాజనరసింహ, కొండా సురేఖ, ఎంపీ సురేష్ షెట్కార్, ఎమ్మెల్యేలు సంజీవరెడ్డి,లక్షికాంత్ రావు, మదన్ మోహన్ రావు,మాణిక్ రావు,టీజిఐఐసి చైర్మన్ నిర్మలా రెడ్డి,సెట్విన్ చైర్మన్ గిరిధర్ రెడ్డి,టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి, స్థానిక ఇంచార్జ్ మాజీ మంత్రి చంద్రశేఖర్ గార్లతో కలిసి ఆయన పాల్గొన్నారు.

జహీరాబాద్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆవిష్కరించిన బసవేశ్వర విగ్రహంతో పాటు కేంద్రీయ విద్యాలయ ప్రారంభోత్సవం, మహిళా స్వయం సహాయక సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పెట్రోల్ బంక్ ప్రారంభం తో పాటు పలు అభివృద్ధి కార్యక్రమాలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇతర నాయకులతో కలిసి పాల్గొన్న ఆయన, అనంతరం నిర్వహించిన బహిరంగ సభలో పాల్గొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇందిరమ్మ పాలన గుర్తు చేస్తూ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం విశేషంగా కృషి చేస్తున్నారని కొనియాడారు. ఆనాడు ఇందిరమ్మ దయతో ఉమ్మడి మెదక్ జిల్లా పారిశ్రామికంగా అభివృద్ధి చెందితే నేడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఈ ప్రాంతానికి మరిన్ని నిధులు ఇచ్చి అభివృద్ధికి సహకరిస్తుందని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఉమ్మడి మెదక్ జిల్లా అభివృద్ధి పథంలో దూసుకుపోతుందని స్పష్టం చేశారు.



## రాజీవ్ కల్యాణ మండపం అభివృద్ధికి భారీగా నిధులు..

**శ్మశాన వాటికలకు మహార్ధశ:-ఉప్పల్ కార్పొరేటర్ రజితాపరమేశ్వర్‌రెడ్డి**

**గాంధీనగర్ శ్మశానవాటిక అభివృద్ధికి రూ.87 లక్షల నిధులు**

**శాంతినగర్ శ్మశానవాటిక అభివృద్ధి పనులకు రూ.90 లక్షల నిధులు**

**నిధుల మంజూరు పత్రాలను అందచేసిన కార్పొరేటర్ రజితాపరమేశ్వర్‌రెడ్డి**

ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):- ఉప్పల్ గాంధీనగర్ లోని రాజీవ్ కల్యాణ మండపం బ్యాలెన్స్ పనులను చేపట్టేందుకు రూ.85 లక్షల నిధులను మంజూరు చేయించినట్టుగా కార్పొరేటర్ మందుముల రజితపరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు.దీంతో పాటు ఉప్పల్ డివిజన్‌లోని శ్మశానాల అభివృద్ధికి కృషి చేస్తున్నట్టుగా చెప్పారు. సీఎం రేవంత్‌రెడ్డి ప్రత్యేక చొరవతో, ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో డివిజన్ అభివృద్ధికి కావాల్సిన నిధులను తెప్పిస్తూ పనులను చేపడుతున్నట్టుగా చెప్పారు. ఉప్పల్ డివిజన్ లోని గాంధీనగర్ శ్మశానవాటిక అభివృద్ధి, మరమ్మతు పనులకు రూ.87 లక్షలు, శాంతినగర్ శ్మశానవాటిక అభివృద్ధి, మరమ్మతు పనులకు రూ.90 లక్షల నిధుల మంజూరు అయ్యాయి. శుక్రవారం శాంతి నగర్ ,ఇందిర నగర్,గాంధీ నగర్ కాలనీ వాసులకు మంజూరు పత్రాలను రజితాపరమేశ్వర్ రెడ్డి అంద చేశారు. ఈ నిధులతో వెయిటింగ్ హాల్, ప్రహరీగోడ నిర్మాణాలు, ఇతర మైనర్ మరమ్మతులను చేపట్టనున్నట్టుగా ఈ సందర్భంగా రజితాపరమేశ్వర్ రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో బాకారం లక్ష్మణ్, ఏసురి యాదగిరి,లింగంపల్లి రామకృష్ణ,తిక్కా ప్రకాష్,బోనగిరి దాస్,మండల తిరుపతి, అలుగుల అనిల్,జనగాం రామకృష్ణ,గుండె అశోక్, గుండె సాయిలు, ఒక్కసు బాలనర్సింహా,మద్దురి కుమార్, తోకటి నర్సింహా, గంజాయి మహేష్, బాకారం మల్లుకార్జున్, ఒక్కసు నరేందర్, గుండె పూనెందర్, మండల నాగరాజు, కుందనపెల్లి రాజు, ఏసురి సురేష్, డప్పు లక్ష్మణ్, డప్పు నందు,కొక్కొండ యాదగిరి,ఎడ్ల అగ్రిపరాజు,అల్వాలా భాస్కర్, జనగాం రామకృష్ణ, కొక్కొండ నర్సింగరావు,తుప్రాన్ చెంద్ర మౌళి, ఎడ్ల చెందర్, వినోద్, ఎలాముల్లా బాబు,అనిత,నాని చిన్ని , రేణుక,అశ్విని తదితరులు పాల్గొన్నారు.



## ఈస్ట్ జోన్ డిసిపికి వినతి పత్రం

అంబర్ పేట్ :మే 23బీ( వాయిస్ టూ డే): అంబర్పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో అంబర్పేట్ డివిజన్ ప్రేమ్ నగర్, ఓల్డ్ ప్రేమ్ నగర్, పోలీస్ లైన్ గవర్నమెంట్ స్కూల్ లకోటియా, హోటల్ గ్రీన్ ల్యాండ్, పటేల్ నగర్, బాపునగర్ రఘునాథ్ నగర్, దుర్గా నగర్ మొదలైన ప్రాంతాలలో ఈవ్ టీజింగ్, ఆకతాయిల వేధింపులు, అసాంఘిక కార్యక్రమాలు అధికమయ్యాయి. కొందరు యువకులు రాత్రి వేళలో బస్తీలో ప్రధాన కూడళ్ళు మరియు రోడ్లపై గుంపులుగా జులాయిగా తిరుగుతూ పాన్ షాప్‌ల వద్ద, హోటల్లో వద్ద కూర్చొని బస్తీలలో అర్గులపై కూర్చొని మద్యం సేవిస్తూ స్థానికంగా నానా గొడవలు సృష్టిస్తున్నారు. మద్యం మత్తులో నేరాలకు పాల్పడడం ఒకరితో ఒకరు గొడవలు పడడం జరుగుతున్నవి. వీరిపై పోలీస్ స్టేషన్లో కేసులు నమోదు అవుతున్న కూడా తమ ప్రవర్తన మార్చుకో లేకుండా యువత తయారైనది. దీనిపై ఆపరేషన్ చెబుత్రా కార్యక్రమాన్ని అమలు చేయవలసిందిగా కోరుతూ అంబర్పేట్ డివిజన్ కంటెస్టెడ్ కార్పొరేటర్ బిసి విద్యార్థి విభాగం నాయకులు రాజశేఖర్ గంగపుత్ర మరియు ప్రేమ్ నగర్ బస్తి పెద్దలు నేతాజీ ఫౌండేషన్ వ్యవస్థాపకులు మైలారం రాజు, తిరుపతి గుప్తా, రాజు నేత, ఉదయ్ ఆధ్వర్యంలో ఈస్ట్ జోన్ డిసిపికి వినతి పత్రం అందజేయడం జరిగింది.

## కార్మికుల సంక్షేమం కాంగ్రెస్ పార్టీతోనే ఐ ఎన్ టి యు సి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు గుంజ శ్రీను



కుత్బుల్లాపూర్ మే 23(వాయిస్ టుడే): సూరారం సాయిబాబా నగర్ భవన నిర్మాణ కార్మిక సంఘం కార్యాలయంలో నియామక పత్రాలను అందజేశారు నిమాపక పత్రం అందజేసి ఐ ఎన్ టి యు సి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు గుంజ శీను మాట్లాడుతూ భారతదేశంలో కార్మికుల పక్షాన నిలబడిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని అన్నారు ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ కార్మికుల కోసం అనేకమైన సంక్షేమ పథకాలను తెచ్చిందని అసంఘటిత భవన కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసింది యూపీఏ ప్రభుత్వం సోనియా గాంధీ నాయకత్వంలో కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చట్టాలను తెచ్చిందని కార్మిక చట్టాలను రద్దు చేస్తూ బిజెపి నాలుగు భాగాలుగా విభజించి కార్పొరేట్ సంస్థలకు అప్ప చెప్పిందని దానిపై పోరాటం చేయవలసిన అవసరం ఉందని అన్నారు తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి నాయకత్వంలో పేదలకు సన్న బియ్యం ఉచిత విద్యుత్తు 500 కి గ్యాస్ సిలిండర్ అందిస్తూ పేదల కార్మికుల ప్రజాపాలన కొనసాగిస్తున్నారని అన్నారుజాతీయ వామ పక్ష కార్మిక సంఘాలు ప్రాంతీయ సంఘాలను కలుపుకొని ఐ ఎన్ టి యు సి జాతీయ అధ్యక్షులు అంబటి కృష్ణమూర్తి నాయకత్వంలో ఢిల్లీ జంతర్మంతర్ వద్ద పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టనుండమని రద్దు చేసిన చట్టాలను పునరుద్ధరించాలని బిజెపి ప్రభుత్వానికి డిమాండ్ చేశారు ఈ క్రింది వారికి నియామక పత్రాలు అందజేశారు.

ఐ ఎన్ టి యు సి జిహెచ్ఎంసి అధ్యక్షులు ఎండి చాంద్ పాషా

ఐ ఎన్ టి యు సి జిహెచ్ఎంసి ప్రధాన కార్యదర్శి మమ్మద్ అహ్మద్

ఐ ఎన్ టి యు సి జిహెచ్ఎంసి ఓల్డ్ సిటీ ఇంచార్జ్ మిర్జా షౌకత్ బెగ్

ఐ ఎన్ టి యు సి జిహెచ్ఎంసి కారువాన నియోజకవర్గం అధ్యక్షులు సయ్యద్ జావిద్ ఖాన్

ఐ ఎన్ టి యు సి జిహెచ్ఎంసి బహుదూర్ పుర నియోజకవర్గ అధ్యక్షులు ఎండి ఖలీల్

ఐ ఎన్ టి యు సి రాజేంద్రనగర్ నియోజకవర్గం అధ్యక్షులు సయ్యద్ షకీల్ ఐ ఎన్ టి యూసి జాతీయ అధ్యక్షులు అంబటి కృష్ణమూర్తి ఆదేశాలనుసారం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు గుంజ శ్రీనివాస్ గారు నియమాగ పత్రాలు అందజేశారు కార్యక్రమంలో ఐ ఎన్ టి యు సి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గూడ ఐలయ్య గౌడ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏం జనార్ధన్ ఐ ఎన్ టి యు సి కుత్బుల్లాపూర్ నియోజక వర్గం అధ్యక్షులు హెచ్ఎంటి కృష్ణ పాల్గొన్నారు.

## కిడ్స్ ప్లే స్కూల్‌ను ప్రారంభించిన నియోజకవర్గ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి



కుత్బుల్లాపూర్ మే 23(వాయిస్ టుడే) : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలోని సింహపురి కాలనీ బౌరంపేట్ వాసులు డా.ఎ సరిగారి ఎల్లా రెడ్డి నూతనంగా ఏర్పాటు చేసుకున్న స్ పి ర్ కిడ్స్ ప్లే స్కూల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రారంభించిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి . ఈ కార్యక్రమంలో న్ ఎం సి అధ్యక్షులు కోలన్ రాజశేఖర్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సంజీవ రెడ్డి, అల్లేటి శ్రీనివాస్ రావు మరియు తదితరులు పాల్గొన్నారు.



## జీడిమెట్ల బస్తీ దవాఖానలో జన ఆరోగ్య కమిటీ సమావేశం

## ముఖ్య అతిథిగా బీజేపీ కార్పొరేటర్ తారాచంద్రారెడ్డి పాల్గొనిక

కుత్బుల్లాపూర్ మే 23(వాయిస్ టుడే)బీ కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 132 జీడిమెట్ల డివిజన్ పరిధి జీడిమెట్ల గ్రామం బస్తీ దావకాన లో డా.అనుపమ నిర్వహించిన అతిధి జన ఆరోగ్య కమిటీ సమావేశ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసి వారికి ఉన్న సమస్యల యొక్క వివరాలను అడిగి తెలుసుకున్న బీజేపీ 132 జీడిమెట్ల డివిజన్ కార్పొరేటర్ చెరుకుపల్లి తారా చంద్రారెడ్డి .ఈ కార్యక్రమం లో బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహ రెడ్డి,132 జీడిమెట్ల డివిజన్ అధ్యక్షులు జోగిని రాజు,ఎశ్వంత్,వెంకు,సోనీ,శ్రవణ్,శివ తదితరులు పాల్గొన్నారు.



## ఎంపీ వద్దిరాజు మాజీ ఎమ్మెల్యే సండ్రతో కలిసి నూతన వధూవరులకు ఆశీస్సులు

తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జరిగిన మహోద్యమంలో చురుకైన పాత్ర పోషించిన ఖమ్మం నగరానికి చెందిన దోకుపర్తి సుబ్బారావు కూతురు లోహిత పెళ్లికి రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ సత్తుపల్లి నియోజకవర్గ ఇంఛార్జి సండ్ర వెంకటవీరయ్య తదితర ప్రముఖులు హాజరయ్యారు.సుబ్బారావు-గోపీలక్ష్మి దంపతుల ఏకైక కూతురు లోహిత పెళ్లి హైదరాబాద్ రాంపల్లి వాస్తవ్యులు పబ్బ బాలశేఖర్-ప్రసన్న దంపతుల ఏకైక కుమారుడు మణిదీప్ తో ఖమ్మం గాంధీచౌక్ వద్ద ఉన్న వాసవి గార్డెన్స్ ఫంక్షన్ హాలులో శుక్రవారం రాత్రి ఘనంగా జరిగింది.ఈ పెళ్లికి ఎంపీ రవిచంద్ర, మాజీ ఎమ్మెల్యే వెంకటవీరయ్య తదితర ప్రముఖులు హాజరై అక్షింతలు వేసి, పుష్పగుచ్ఛమిచ్చి నూతన వధూవరులు లోహిత -మణిదీప్ లకు తమ ఆ%



## నూతన వధూవరులకు ఎంపీ వద్దిరాజు ఆశీస్సులు

రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే.టీ.రామారావు,మాజీ మంత్రులు గంగుల కమలాకర్,వీ.శ్రీనివాస్ గౌడ్, ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు గాదరి కిశోర్ కుమార్, బూడిద భిక్షమయ్య గౌడ్ తదితర ప్రముఖులతో కలిసి నూతన వధూవరులు శివసాగర్-తనూజలను ఆశీర్వదించారు.సాహిత్య అకాడమీ మాజీ ఛైర్మన్ జూలూరు గౌరీశంకర్ -సత్యవతి దంపతుల కుమారుడు శివసాగర్ పెళ్లి తనూజతో నాగోల్ బండ్లగూడలోని పీఎంఆర్ కన్వెన్షన్ హాలులో శుక్రవారం ఉదయం ఘనంగా జరిగింది.ఈ పెళ్లికి ఎంపీ రవిచంద్ర మాజీ మంత్రులు కేటీఆర్, కమలాకర్, శ్రీనివాస్ గౌడ్, ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యేలు భిక్షమయ్య గౌడ్, కిశోర్ కుమార్ తదితర ప్రముఖులతో కలిసి హాజరై అక్షింతలు వేసి, పుష్పగుచ్ఛమిచ్చి నూతన వధూవరులకు ఆశీస్సులు అందజేశారు.అలాగే, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి,మున్నూరుకాపు సంఘం ప్రముఖులు సర్ధార్ పుటం పురుషోత్తమ రావు,ఆవుల రామారావు,బీసీ కమిషన్ మాజీ సభ్యులు డాక్టర్ ఆంజనేయ గౌడ్,కోతి కిశోర్ గౌడ్,ఉపేంద్రాచారి, బీఆర్ఎస్ నాయకులు వై.సతీష్ రెడ్డి ,ధర్మేందర్ రెడ్డి, రాజారాం యాదవ్,నరేష్ ప్రజాపతి తదితరులు నూతన వధూవరులు శివసాగర్-తనూజలను ఆశీర్వదించారు.



## సుక్క కిరణ్ కుమార్‌కి దళిత రత్న అవార్డు.. అభినందించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతిది):- దళిత హక్కులు, ఆత్మగౌరవం కోసం కొనసాగిస్తున్న పోరాటానికి గుర్తింపుగా ఎన్నో యేండ్ల నుండి దళితుల అభ్యున్నతి కోసం పరితపిస్తూ మహనీయుల విగ్రహాలకు పాలాభిషేకాలు అన్నదానాలు నిర్వహిస్తూ ప్రజా సేవలో పరితపించే ఉప్పల్ డివిజన్ కి చెందిన సుక్క కిరణ్ కుమార్ కి దళిత రత్న అవార్డు నీ రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ చేతుల మీదుగా అందజేయడం జరిగింది.ఈ సందర్భగా ఆయన అభినందనలు తెలిపారు. ప్రజా సేవలో ఉండాలని ఆయన ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో హెచ్ బి కాలనీ డివిజన్ కార్పొరేటర్ ప్రభుదాస్ , మాజీ కార్పొరేటర్ శ్రీనివాస్ రెడ్డి , బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు గంధం నాగేశ్వర్ రావు , ప్రవీణ్ సురెడ్డి శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వాటర్ మోటర్ ప్రారంభించిన హబీబ సుల్తానా

జూబ్లీహిల్స్ 23 మే (వాయిస్ టుడే) బోరబండ.. బంజర నగర్ మరియు భారత్ నగర్ లోని స్తానికులు ఎండాకాలం నడుస్తున్న అవసరాలకు సంబందించిన అదిక నీటికి వినియోగనికి భరత్ నగర్ ఆర్వో ప్లాంటు వద్ద గల బాయి నుండి నీటిని వాడుకోవడం జరగుతుంది, అయితే కొన్ని రొజులక్రితం మోటార్ పాడవ్వడంతో, స్తానిక కార్పొరేటర్ మజి డిప్యూటి మెయర్, జిహెచ్ఎంసి మొహమ్మద్ బాబా ఫసియుద్దిన్ స్థానికంగా ఉన్న ప్రజలు దృష్టికి రవడంతో తన సొంతంగా ఒక కొత్త మోటర్ కొనుగొలు చేసి వారికి అందించడంతో పాటు బాబా ఫసియుద్దిన్ సతిమని హబీబా సుల్తాన చేతులమీదుగా మోటర్ ప్రారంభించడంతో స్తానికులు హర్షం వ్యక్తం చెస్తూ బాబా ఫసియుద్దీన్ ను కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హిదయత్ ఖన్, ఖయ్యూమ్, ముబీన్, ఖలీల్, బలా రాజ్ గౌడ్, జరీనా, మరియు స్తానికులు పెద్ద ఎతున్న పాల్గోన్నారు.



# హైదరాబాద్ విశ్వనగరం, ప్రపంచదృష్టిని ఆకర్షిస్తుంది

### సమస్యల పరిష్కారానికి నిధులు కేటాయించరా...

### కేంద్రమంత్రి జి.కిషన్ రెడ్డి...

### 70 శాతం రెవెన్యూ భాగ్యనగరం నుంచే



సికింద్రాబాద్, మే 23 (వాయిస్ టుడే ప్రతినిధి): వేగవంతమైన అభివృద్ధి దిశగా ముందుకు సాగుతున్న విశ్వనగరం హైదరాబాద్ అని, హైదరాబాద్ మహానగరం ప్రపంచదృష్టిని ఆకర్షిస్తుందని, 70 శాతం రాష్ట్రానికి రెవెన్యూ తీసుకువస్తున్న నగరంలోని పలు కాలనీలు, బస్తీలు, వాడల్లోని మౌలిక సదుపాయాల కల్పనకు జీహెచ్ఎంసీ, వాటర్ వర్క్స్, ప్రభుత్వం నిధులు కేటాయించకపోవడం శోచనీయమని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి బీజేపీ అధ్యక్షుడు జి.కిషన్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం గాంధీనగర్ డివిజన్ లో రూ. 1.29 కోట్ల వాటర్ వర్క్స్ పనులకు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, ముషీరాబాద్ శాసనసభ్యులు ముఠా గోపాల్ తో కలిసి భూమి పూజలు నిర్వహించారు. సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ భాగ్యనగరంలో కాంగ్రెస్ పార్టీకి ఒక్క ఎమ్మెల్యే, కార్పొరేటర్ లేనందున నగర అభివృద్ధిని నిర్లక్ష్యం చేస్తున్నారని విమర్శించారు. కార్పొరేటర్ల కూ సైతం నిధులు కేటాయించడం లేదన్నారు. దీంతో అభివృద్ధి పనుల్లో వేగం మంద గిస్తుందని చెప్పారు. అందాల పోటీలతో నే నగరం అభివృద్ధి జరగదన్నారు. బస్తీల్లో, కాలనీల్లో, స్లమ్స్ లో మౌలిక సదుపాయాల కల్పనలో వేగం పెంచాల్సిన అవసరం ఉందన్నారు. వీధి లైట్లు, ప్లే గ్రౌండ్ లు, రోడ్ల మరమ్మత్తులు, మౌలిక సదుపాయాల కల్పన కోసం వెంటనే సీఎం రేవంత్ రెడ్డి నిధులను పెద్ద ఎత్తున కేటాయించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. గతం లో వీధి లైట్ల ను ఒకటి, రెండు రోజుల్లోనే మార్చే వారని చెప్పారు. ప్రస్తుతం ఆ పరిస్థితి లేదన్నారు. గాంధీనగర్ డివిజన్ లో వీధి లైట్ల ఏర్పాటుకు నిధులు లేవని అధికారులు చేతులెత్తేస్తున్నారని చెప్పారు. ప్రపంచ దృష్టిని ఆకర్షిస్తున్న నగర ప్రజల సమస్యలు పరిష్కరించాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉందని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి జోనల్ కమిషనర్ రవికిరణ్, వాటర్ వర్క్స్ జిఎం రామానుజన్ రెడ్డి, రామకృష్ణ, ది గీత, సన్నీ, జిఎం కార్తీక్ రెడ్డి, ల తోపాటు స్థానిక కార్పొరేటర్ పావని వినయ్ కుమార్, టిఆర్ఎస్ యువ నాయకులు ముఠా జయసింహ, డివిజన్ ప్రెసిడెంట్ రాకేష్ కుమార్, శ్రీకాంత్, శ్రీనివాస్, పున్నా సత్యనారాయణ, గడ్డమీద శ్రీను, రవిశంకర్ గుప్తా, హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

## ఫిట్నెస్ జిమ్‌ని ప్రారంభించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య



భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి):– యాదాద్రి భువనగిరి జిల్లా లో బొమ్మలరామారం మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఫిట్నెస్ జిమ్ ను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ప్రారంభించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఫిట్నెస్ జిమ్ యాజమాన్యం ఎమ్మెల్యే కి శాలువతో సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ యువత చెడు వ్యసనాలకు బానిసలుగా కాకుండా పెడదారిన పోకుండా ప్రతిరోజు వ్యాయామం చేస్తూ ఆరోగ్యంగా ఉండాలని శరీర దృఢత్వం కలిగి ఉండాలని రోజు వ్యాయామం చేయడం ద్వారా ఆరోగ్యంగా ఉంటామని తెలిపారు.



## తల్లిదండ్రులు లేని ఆడబిడ్డ అర్పితకు పుస్తే మట్టెలు అందజేత

### – ప్రెస్ క్లబ్ ఎల్లారెడ్డిపేట ఆధ్వర్యంలో

వాయిస్ టుడే ప్రతినిధి, ఎల్లారెడ్డిపేట/రాజన్న సిరిసిల్ల జిల్లా: ఎల్లారెడ్డిపేట మండలం గొల్లపల్లి గ్రామంలో తల్లిదండ్రులు లేని ఓ ఆడబిడ్డ పెండ్లి సందర్భంగా పుస్తె మట్టలను వితరణ చేసి ఔదార్యం చాటుకున్న ప్రెస్ క్లబ్.. ఎల్లారెడ్డిపేట మండలం గొల్లపల్లి గ్రామానికి చెందిన గడ్డమీది అర్పిత తండ్రి 20 ఏండ్ల క్రితం, తల్లి నాలుగేండ్ల క్రితం చనిపోయారు. దీంతో అర్పిత ఒంటరి అయి బీడీలు చుడుతూ బ్రతికింది. తన పెళ్లిని జరిపించాలని బంధువులు తంగళ్ళపల్లి మండలం రామన్నపల్లి గ్రామానికి చెందిన జగన్ తో సంబంధం కుదిర్చి వివాహాన్ని శుక్రవారం జరిపిస్తున్నారు. ఈ సందర్భంగా మానవీయత హృదయంతో జనం కోసం జర్నలిస్టులు అనే నినాదంతో ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో పుస్తె మట్టెలు, చీరే అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు గౌరీ శంకర్, ప్రధాన కార్యదర్శి శ్యామంతుల అనిల్, కులేర్ కిషోర్, బుర్క, బాబ్జి, సయ్యద్ షరీఫ్, చంద్రమోహన్ రెడ్డి, రవికాంత్, శ్రీ రామోజీ ప్రవీణ్, రవికాంత్, శ్రీ రామోజీ శేఖర్, సురేష్ యాదవ్, సందీప్, కట్టెల బాబు, రమేష్ పాల్గొన్నారు.



## మంత్రి వెంకట్ రెడ్డి జన్మదినం సందర్భంగా ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో పేదలకు రోగులకు పండ్లు పంపిణీ

### – పిసిసి ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్

భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి):– రాష్ట్ర మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి జన్మదినం సందర్భంగా పేదలకు రోగులకు పండ్లు బ్రెడ్ లో పంపిణీ చేసిన పిసిసి ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్ మాజీ కౌన్సిలర్ పడిగెల రేణుక ప్రదీప్ లు ఉన్నారు. తెలంగాణ రాష్ట్ర రోడ్లు భవనాల సినీటోగ్రాఫీ శాఖామాత్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి జన్మదిన సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్ర ప్రభుత్వం ఏరియా ఆసుపత్రిలో 23వ వార్డు మాజీ కౌన్సిలర్ పడిగెల రేణుక ప్రదీప్ ఆధ్వర్యంలో పేదలకు రోగులకు పండ్లు బ్రెడ్లు పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈకార్యక్రమంలో పిసిసి ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్ మాజీ కౌన్సిలర్ పడిగెల రేణుక ప్రదీప్ పాల్గొని పేదలకు రోగులకు పండ్లు బ్రెడ్లు పంపిణీ చేసి మాట్లాడుతూ రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పేద ప్రజలు ఆపదలో ఉంటే తానే ఆపదలో ఉన్నట్లుగా భావించి అనునిత్యం ప్రజల మధ్య పేద ప్రజలకు సేవలు చేస్తూ ఎంతోమంది పేద విద్యార్థులను ప్రతీక్ రెడ్డి ఫౌండేషన్ ద్వారా ఉన్నతమైన చదువులు చదివించి డాక్టర్లను ఇంజనీర్లను పైలెట్లను చేసిన ఘనత శ్రీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి కి దక్కుతుందని అన్నారు. ముఖ్యంగా ఉమ్మడి నల్గొండ జిల్లా అభివృద్ధిలో కోమటిరెడ్డి వెంకటరెడ్డి పాత్ర కీలకమని అన్నారు. మహాత్మ గాంధీ యూనివర్సిటీ బ్రాహ్మణవెల్ల ప్రాజెక్ట్ శ్రీశైలం సొరంగం పనులు బీబీనగర్ ఏమ్స్ ఆస్పత్రి కోసం ఎంపీగా ఉన్న సమయంలో 1300 కోట్లు నిధులు తీసుకొని వచ్చి ఆసుపత్రిని అభివృద్ధి చేయించడం జరిగింది రాష్ట్రంలో అనేక రోడ్లను ఫోర్ లైన్లుగా మార్చి గౌరెల్లి టు భద్రాచలం వయా చత్తీస్గడ్ రోడ్లు వేయించడం మండల కేంద్రాలకు ఆర్ అండ్ బి శాఖ ద్వారా డబల్ రోడ్డు గ్రామీణ ప్రాంతాల రవాణా సౌకర్యం సులభంగా చేసిన ఘనత కుమార్ రెడ్డి వెంకట్ రెడ్డి కి దక్కుతుందని అన్నారు. కోమటిరెడ్డి వెంకటరెడ్డికి శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆశీర్వాదంతో నిండు నూరేళ్లు సుఖ సంతోషాలతో అష్టైశ్వర్యాలతో మరి ఉన్నతమైన పదులను అలంకరించాలని ఆ భగవంతుని కోరుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు కైరవకొండ వెంకటేష్ రాచమల్ల రమేష్ శిగ నరేష్ గౌడ్ రాష్ట్ర సేవాదళ్ ప్రధాన కార్యదర్శి పిట్టల బాలరాజ్ పల్లెలరా యాదగిరి దాసరి మధు గ్యాస్ చిన్న బండారు రవివర్ధన్ డాకురి ప్రకాష్ చిన్నగారి బలరాం జువ్వాడి శ్రీధర్ గౌడ్ రషీద్ షానూర్ బట్టు మహేందర్ లింగం సత్తి సాయి ప్రభాకర్ గంగారం రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## సీసీ కెమెరాల ఆధారంగా దొంగతనానికి పాల్పడ్డ వ్యక్తి అరెస్ట్, రిమాండ్‌కి తరలింపు

### వివరాలు వెల్లడించిన సిరిసిల్ల పట్టణ ఇన్స్పెక్టర్ కృష్ణ




మే 23 వాయిస్ టుడే రాజన్న సిరిసిల్ల జిల్లా: నిందితుడి వివరాలు. 1.వేల్పుల రాజేశ్వర్ రెడ్డి, తండ్రి: రాజీరెడ్డి, 31 సం.లు, నివాసము:ఆరేపల్లి,పాల్వంచ, కామారెడ్డి జిల్లా. నిందితుని వద్ద నుండి స్వాదిన పరుచుకున్న బంగారు ఆభరణాలు:48.47 గ్రాములు.

ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ... బోయినిపల్లి మండలము జగ్గారావు పల్లి గ్రామానికి చెందిన కొమురయ్య అనే వ్యక్తి తేదీ:12-05-2025 నరోజున తన భార్య తో కలసి సిద్ధిపేటలో ఉన్న తన బందువుల పెళ్ళికి వెళ్తుండగా సిరిసిల్ల బస్ స్టాండ్ లో తన భార్య యొక్క హాండ్ బ్యాగ్ లో నుండి 1) బంగారు నల్ల పూసల తాడు, 2) ఒక జత బంగారు చెవుల కమ్మలు 3) బంగారు వంక ఉంగరము 4) బంగారు చైన్ గల డబ్బును గుర్తు తెలియని దొంగలు దొంగిలించినారని ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తులో భాగంగా బస్ స్టాండ్ లో ఉన్న %జజ% కేమేరాల ఆధారంగా నిందితుని ఈరోజు సిరిసిల్లలోని పెద్దబజారులోని శివాలయం వద్ద అదుపులోకి తీసుకొని దొంగిలించిన బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకొని రిమాండ్ కు తరలించడం జరగిందన్నారు.

ప్రజలకు విజ్ఞప్తి..

1.బస్టాండ్ లాంటి రద్దీగా ఉండే ప్రదేశాలలో ప్రజలు బంగారముతో వెళ్తున్నప్పుడు అప్రమత్తంగా ఉండవలెను.

2. మహిళలు బంగారు ఆభరణాలతో ప్రయాణం చేస్తున్నప్పుడు లేదా ఇంటి నుండి బయటకు

వెళ్లినప్పుడు కానీ ఎవరినైనా తోడుగా తీసుకువెల్లవలెను

.3. రద్దీ ప్రదేశాలలో, ఇంటి దగ్గరి ప్రదేశాలలో ఎవరైనా కొత్తగా గాని అనుమానముగా కానీ కనపడితే వెంటనే పోలీస్ వారికి సమాచారము అందించాలి.

4.ఇంట్లోని బంగారు అభరణాలు, నగదును బ్యాంక్ లాకర్లో భద్రపర్చుకోవడం క్షేమాం.




## వార్డుల అభివృద్ధికి బోర్డు నుండి 5 కోట్ల మంజూరు : భానుకా నర్మద

కంటోన్మెంట్: మే 23 (వాయిస్ టుడే ప్రతినిధి) : కంటోన్మెంట్ బోర్డు సాధారణ మీటింగ్ లో అనేక అంశాలపై, బ్రిగేడియర్, బోర్డు సీఈఓ మధుకర్ నాయక్ తో పలు అంశాలను చర్చించారు. బోర్డు మీటింగ్ తరువాత భానుక నర్మద మల్లికార్జున్ తన ఛాంబర్ లో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కంటోన్మెంట్ ఏరియా అభివృద్ధి కోసం అత్యవసర అభివృద్ధి కోసం 5కోట్లు బోర్డు నిధులను మంజూరు చేస్తున్నామని తెలిపారు. గతంలో పనిచేసిన ఎమ్మెల్యే లు మంత్రులు స్పోర్ట్స్ కాంప్లెక్స్, రామన్న కుంట చెరువు సుందరీ కరణ, వివిధ వార్డుల అభివృద్ధి, సదుపాయాలు కల్పించడంలో అభివృద్ధి చేస్తామంటు ప్రగల్భాలు పలికారే తప్ప, అభివృద్ధి చేయడంలో ముందుకు రాలేదని తమదైన శైలిలో విమర్శించారు. ప్రస్తుత కంటోన్మెంట్ ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వం నుండి నిధులు తీసుకు వస్తున్నారని, కంటోన్మెంట్ అభివృద్ధికి సహకరిస్తుండడం అభినందనీయం అన్నారు. బోర్డు పరిధిలోని అన్ని కాలనీలకు మంచినీటి సరఫరా చేయడానికి రిజర్వాయర్ల ఏర్పాటు, ఓవర్ హెడ్ ట్యాంకుల అభివృద్ధి చేపడతామనీ, అదేవిధంగా ఇంటిగ్రేటెడ్ పాఠశాలల నిర్మాణానికి సహకరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, భానుకా మల్లికార్జున్, బిజెపి స్పోక్స్ పర్సన్ బి ఎన్ శ్రీనివాస్, వార్డు అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.



## కంటోన్మెంట్‌లో స్పోర్ట్స్ కాంప్లెక్స్‌కు మోక్షం

### కంటోన్మెంట్ బోర్డ్ కు రాష్ట్ర ప్రభుత్వానికి కుదిరిన ఒప్పందం

### కంటోన్మెంట్ చరిత్రలో గొప్ప సందర్భం అన్న ఎమ్మెల్యే శ్రీ గణేష్

కంటోన్మెంట్: మే 23 (వాయిస్ టుడే ప్రతినిధి) కంటోన్మెంట్ లోని దోభీఘాట్ గ్రౌండ్ లో స్పోర్ట్స్ కాంప్లెక్స్ కోసం రాష్ట్ర ప్రభుత్వం 23.5 కోట్ల రూపాయలు కేటాయించిన నేపథ్యంలో నిర్మాణానికి సంబంధించిన ఎంవోయూ కూడా జరిగిందని కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్ స్పష్టం చేశారు.కంటోన్మెంట్ బోర్డు చరిత్రలోనే ఇది గొప్ప సందర్భమని ఆయన అన్నారు. ముఖ్యమంత్రి, తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ, కంటోన్మెంట్ బోర్డ్ సిఈవో సమన్వయంతోనే ఇది సాధ్యమైందని వారికి ధన్యవాదాలుతెలిపారు.కంటోన్మెంట్ బోర్డు కార్యాలయంలో జరిగిన సాధారణ బోర్డు సమావేశం లో ఎమ్మెల్యే శ్రీగణేష్ పాల్గొన్నారు. ఈ సమావేశంలో బోర్డు పరిధిలోని పలు సమస్యలపై సిఈవో తో చర్చించారు.

కంటోన్మెంట్ నియోజకవర్గానికి నీటి కొరత తీర్చడానికి రాష్ట్ర ప్రభుత్వం5.9 ఎంజిడి ఉన్న సరఫరా ను 1 ఎంజిడి పెంచి 6.9 ఎంజిడి నీళ్లు సరఫరా చేస్తుందని అవసరమైతే అదనంగా కూడా నీళ్లు ఇవ్వడానికి ప్రభుత్వం సిద్దంగా ఉందని అన్నారు.బోర్డులో ఆనీటినివినియోగించుకోవడానికి సరైన వసతులు లేవని ఎమ్మెల్యే అన్నారు. అవసరమైతే రాష్ట్ర ప్రభుత్వమే పంప్ హౌస్ లు, ఓవర్ హెడ్ వాటర్ ట్యాంకులు, స్థలం కేటాయిస్తే రిజర్వాయర్ కూడా

నిర్మించడానికి సిద్దంగా ఉందని ఈ మేరకు ముఖ్యమంత్రి గారు వాటర్ వర్క్స్ ఎండితో కూడా మాట్లాడారని ఎమ్మెల్యే తెలిపారు.కంటోన్మెంట్ బోర్డు పరిధిలో స్థలం కేటాయిస్తే రాష్ట్రప్రభుత్వం మల్టిపర్పస్ ఫంక్షన్ హాల్ నిర్మాణానికి, ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షిల్ స్కూల్ నిర్మాణానికి కూడా సిద్దంగా ఉందని, రామన్న కుంట చెరువును శు ద్ది చేసి, వాకింగ్ ట్రాక్ లు నిర్మించి అభివృద్ధి చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం సిద్దంగా ఉందని ఎమ్మెల్యే తెలిపారు. కంటోన్మెంట్ అభివృద్ధికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పూర్తి స్థాయిలో సహకరిస్తున్నారని ఆయనకు, రాష్ట్ర ప్రభుత్వానికి ఎమ్మెల్యే శ్రీగణేష్ ధన్యవాదాలు తెలిపారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే శ్రీగణేష్ తో పాటు కంటోన్మెంట్ ప్రెసిడెంట్ బ్రిగేడర్ నంజుడేశ్వర, సిఈవో మధుకర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



## పదోన్నతులు పోలీస్‌లకు మరింత బాధ్యతను పెంచుతాయి

### పదోన్నతులు జీవన శైలిని మార్చే విధంగా ఉత్సాహాన్ని కలిగిస్తాయి

మే 23వాయిస్ టుడే రాజన్న సిరిసిల్ల జిల్లా: జిల్లాలో ఏఎస్ఐగా విధులు నిర్వహిస్తూ ఎస్.ఐ లుగా పదోన్నతి పొందిన శంకర్(సిరిసిల్ల టౌన్ ప్రస్తుతం), లక్పతి(వేములవాడ రూరల్),మోతీరం(బోయినపల్లి) లను అభినందించి శుభాకాంక్షలు తెలిపిన జిల్లా ఎస్పీ మహేష్ బి గితే ఐపీఎస్ ఈసందర్భంగా ఎస్పి మాట్లాడుతూ.... పోలీస్ శాఖలో పదోన్నతులు మరింత బాధ్యతను పెంచుతాయని అన్నారు, పదోన్నతులు పొందిన పోలీస్ సిబ్బంది రెట్టింపు ఉత్సాహంతో ప్రజలకు సేవలు అందించాలని కోరారు. పోలీసు శాఖలో క్రమశిక్షణతో బాధ్యతగా విధుల పట్ల నిబద్ధతతో వ్యవహరించే ప్రతి ఒక్కరికీ తగిన గుర్తింపు,గౌరవ మర్యాదలు లభిస్తాయని తెలియజేశారు.



## వేములవాడలో విజయవంతంగా తిరంగ యాత్ర

### భారత సైన్యానికి మద్దతుగా బీజేపీ నేతృత్వంలో మహా ర్యాలీ

వాయిస్ టుడే ప్రతినిధి, వేములవాడ/రాజన్న సిరిసిల్ల జిల్లా: వేములవాడ పట్టణ బీజేపీ శాఖ ఆధ్వర్యంలో ఈరోజు ఘనంగా నిర్వహించిన తిరంగ యాత్రను నియోజకవర్గ స్థాయిలో బీజేపీ కార్యకర్తలు, పట్టణ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి, మాజీ అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ, పార్టీ ఇంచార్జి చెన్నమనేని



వికాస్ బాబు, రాష్ట్ర ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి కుమ్మరి శంకర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, రూరల్ మరియు అర్బన్ అధ్యక్షులు, చందుర్తి మండల అధ్యక్షులు, పట్టణ కమిటీ సభ్యులు, హిందూ సంఘాల నాయకులు, పట్టణ ప్రముఖులు భారీగా పాల్గొన్నారు. ఈ యాత్ర “ఆపరేషన్ సిందూరు”కు మద్దతుగా, భారత సైన్యానికి సంఘీభావం ప్రకటిస్తూ, ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి బాసటగా నిలిచే విధంగా సాగింది. పౌరుల నుంచి విశేష స్పందన లభించడంతో కార్యక్రమం ఉత్సాహంగా కొనసాగింది.

## పేదల ఆరోగ్యం పట్ల కాంగ్రెస్ పార్టీ చిత్తశుద్ధితో ఉంది: ప్రణవ్



హుజురాబాద్ మే 23 (వాయిస్ టుడే): కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ఆరోగ్యం పట్ల,పరిస్థితి బాగోలేక ఇబ్బందుల పాలైనవారికి సీఎంరిలీఫ్ ఫండ్ చెక్కుల ద్వారా ఆదుకుంటుందని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు.శుక్రవారం నాడు హుజురాబాద్ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జమ్మికుంట పట్టణ,మండల,వీణవంక,ఇళ్ళందకుంట మండలాలకు చెందిన 86 మంది లబ్దిదారులకు 30,44,000/- విలువ చేసే చెక్కులను లబ్దిదారులకు అందజేశారు.అనంతరం వారు మాట్లాడుతూ లబ్ధిదారులు చెక్కులను వెంటనే బ్యాంక్ లో డిపాజిట్ చేసుకోవాలని,తమ దగ్గరికి వచ్చిన వెంటనే చెక్కులను పంపిణీ చేస్తున్నామని అన్నారు.రాజకీయాలతో సంబంధం లేకుండా అర్హులైన ప్రతి లబ్దిదారునికి అందజేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో జమ్మికుంట, వీణవంక, ఇళ్ళంధకుంట మండలాలకు చెందిన మండల అధ్యక్షులు,పట్టణ అధ్యక్షుడు, ఇళ్ళందకుంట దేవాలయ చైర్మెన్, డైరెక్టర్లు, సీనియర్ నాయకులు,కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.




## మహిళలు అన్నింటిలో భాగస్వాములు కావాలి

### మున్సిపల్ కమీషనర్ మహమ్మద్ అయాజ్

జమ్మికుంట మే 23 (వాయిస్ టుడే): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఉమెన్ ఫర్ ట్రీస్ అమృత్ 2.0 లో భాగంగా మహిళలు అన్ని కార్యక్రమాలలో భాగస్వాములు అయి అర్షిక పురోగతిని సాధించాలని మున్సిపల్ కమీషనర్ మహమ్మద్ ఆయాజ్ అన్నారు. శుక్రవారం జమ్మికుంట పట్టణంలోని నాయిని చెరువు ప్రాంతంలో మున్సిపల్ కమీషనర్ మహమ్మద్ అయాజ్, మెప్మా డీఎంసీ శ్రీవాణి, మెప్మా ఇంచార్జి టి.ఎం.సి. జ్యోతి, సీ.ఎల్ ఆర్పీ మంజులలు పరిశీలించి, సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమీషనర్ మహమ్మద్ అయాజ్, మెప్మా డీఎంసీ శ్రీవాణిలు మాట్లాడుతూ మహిళా సంఘంలోని సభ్యులు రానున్న వర్షాకాలంలో మొక్కలు నాటి, జియో ట్యాగ్ ద్వారా వాటిని విధిగా సంరక్షించాలన్నారు. మొక్కలు సక్రమంగా పెరిగే విధంగా పూర్తి భాద్యత సంఘ సభ్యులదే ఉంటుందని అయన అన్నారు. వర్షాకాలంలో కానీ, చలి కాలంలో కానీ, ఎండ కాలంలో కానీ వాటిని సంరక్షించి, వాటి పరిరక్షించాలని అయన పిలుపు నిచ్చారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో రానున్న రోజుల్లో నాయిని చెరువును మినీ ట్యాంక్ బండ్ గా ఏర్పాటు చేయబోతున్నట్లు కమిషనర్ మహమ్మద్ అయాజ్ అన్నారు. ఈ కార్యక్రమంలో అర్పిలు, సంఘ సభ్యులు, ఈ ఈ శ్రీ కాంత్, పలువురు పాల్గొన్నారు.

## బోయినపల్లి ఎస్ఐగా రాజ్ కుమార్



వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి మే 23 : బోయినపల్లి ఎస్ఐగా రాజ్ కుమార్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేసిన ఎస్ఐ పృథ్విధర్ గౌడ్ ను కరీంనగర్ కమిషనరేట్ కు బదిలీ చేయగా కరీంనగర్ కమిషనరేట్ పరిధిలోని జమ్మికుంట మండలం ఇల్లందకుంటలో విధులు నిర్వహిస్తున్న రాజ్ కుమార్ ను బోయినపల్లి కి ఉన్నతాధికారులు బదిలీ చేశారు . ఈ సందర్భంగా బాధ్యతలు చేపట్టిన ఎస్సై రాజకుమార్ మాట్లాడుతూ శాంతిభద్ర పరిరక్షణలో ప్రతి ఒక్కరు సహకరించాలని ఎస్సై కోరారు. ప్రజలకు ఏమన్నా సమస్యలు ఉంటే నేరుగా వచ్చి వారి సమస్యలు తెలపాలని సూచించారు.

# కన్నుల పండుగగా పంచముఖి ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ఠ

**ప్రత్యేక పూజలు నిర్వహించిన హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్, సిపిఐ నేత చాడ వెంకటరెడ్డి..**

**భక్తులకు మహా అన్న ప్రసాదం ఏర్పాటు**

**ఆలయ నిర్మాణంలో భాగస్వామ్యమైన వారికి ధన్యవాదాలు**



చిగురుమామిడి (వాయిస్ టుడే): కరీంనగర్ జిల్లా చిగురుమామిడి గ్రామ శివారులోని శ్రీ స్వయంభు పాంబండ పంచముఖ ఆంజనేయస్వామి ఆలయంలో శుక్రవారం ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం, ధ్వజస్తంభ ప్రతిష్ట కార్యక్రమాలను ఆలయ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ శ్రీ శ్రీ గురూజీ ఉమేష్ స్వామి ఆధ్వర్యంలో ఆలయంలో మహా పూర్ణహుతి, మూర్తుల ప్రతిష్ట మహోత్సవం, శిఖర ప్రతిష్ట, శ్రీ సీతారామచంద్రస్వామి కళ్యాణ మహోత్సవం తదితర ప్రత్యేక పూజా కార్యక్రమాలను ఉదయం నుండి నిర్వహించారు. భక్తులను ఆకట్టుకునే విధంగా ఆలయాన్ని కోటి 50లక్షల రూపాయలతో అందంగా నిర్మించారు. స్వామివారిని దర్శించుకునేందుకు హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్, సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి, హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి, మాజీ ఎంపీపీ కొత్త వినీత శ్రీనివాస్ రెడ్డి, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు జన్నపురెడ్డి సురేందర్ రెడ్డి, హైదరాబాద్ యూసఫ్ గూడ మాజీ కార్పొరేటర్ గుర్రం మురళీ గౌడ్, సింగిల్ విండో చైర్మన్ జంగా వెంకటరమణారెడ్డి, విగ్రహదాతలు ఆకవరం భవాని శివప్రసాద్ లు హాజరై ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. 10 సంవత్సరాల కాలంలో లక్షలాది మంది భక్తుల నమ్మకాన్ని నిలబెడుతూ మరో కొండగట్టుల దినదిన అభివృద్ధి చెందుతున్న భక్తుల చిరకాల వాంఛ విగ్రహ ప్రతిష్టతో నెరవేరిందని పలువురు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వామి వారి ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని, వర్షాలు సమృద్ధి కురిసి పంటలు బాగా పండాలని వారు కోరారు. విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి వచ్చిన భక్తులకు మహా అన్నప్రసాద కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహించారు. విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాలను తిలికించేందుకు రాష్ట్రం నలుమూలల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఆలయానికి వచ్చిన అతిథులను శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు. హైదరాబాద్ యూసుఫ్ గూడా మాజీ చైర్మన్ గుర్రం మురళి గౌడ్ దంపతులు ఆలయ అభివృద్ధి కోసం లక్ష రూపాయలను, విగ్రహ ప్రతిష్ట లో గజమాలను అందజేశారు. ఆలయ అభివృద్ధికి సహకరించిన ప్రతి ఒక్కరికి కమిటీ సభ్యులు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆగమశాస్త్ర పండితులు నమిలికొండ రమణాచార్య స్వామి, సింగిల్ విండో వైస్ చైర్మన్ కరివేద మహేందర్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ మండల ఆధ్యక్షుడు మామిడి అంజయ్య, సిపిఐ పార్టీ మండల అధ్యక్షుడు నాగేల్లి లక్ష్మారెడ్డి, యజ్ఞశాల నిర్మాణ దాతలు చిట్టుమల్ల సుజాత విశ్వనాథం గుప్తా, మాజీ వైస్ ఎంపీపీ ఆకవరం భవాని శివప్రసాద్, మోహన్ రెడ్డి, నాయకులు సన్నీల్ల వెంకటేష్, గోలి బాపురెడ్డి, ముక్కెర సదానందం, బొడిగ పరుశురాములు, పిడిశెట్టి రాజు, తెరాల సత్యనారాయణ, దుడ్డేల లక్ష్మీనారాయణ, కత్తుల రమేష్, పోటు మల్లారెడ్డి, రామోజు కృష్ణమాచారి, బరిగెల సదానందం, హనుమల్ల సత్యనారాయణ, జక్కుల బాబు, తెరాల అమర్, తాడం శేఖర్ మరియు భక్తులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పెద్ద కొడుకుల కుటుంబానికి భరోసా ఇచ్చిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

**బాధిత కుటుంబానికి బాసటగా నిలుస్తా**

**సెస్ పరంగా 5లక్షల ఎక్స్ గ్రేసియా**

**ఎలాంటి సాయం కావాలన్నా తనను సంప్రదించండి చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**



వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి మే 23: బోయినపల్లి మండలం నిలోజిపల్లి గ్రామానికి చెందిన ఎర్ర శోభ కరెంట్ షాక్ తో మృతి చెందడంతో బాధిత కుటుంబానికి బాసటగా నిలుస్తానని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం తెలిపారు. జిల్లా కలెక్టర్ తో మాట్లాడి కుటుంబ ఆర్థిక పరిస్థితి వివరించడంతో రూ.50 వేల చెక్కు మంజూరు చేయడంతో మృతురాలి కుటుంబ సభ్యులకు శుక్రవారం ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం చెక్కును స్థానిక నాయకులతో కలిసి అందించారు అనంతరం కుటుంబ పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. సెస్ అధికారులతో మాట్లాడి రూ. 5 లక్షల ఎక్స్ గ్రేషియా వచ్చే విధంగా చర్యలు తీసుకుంటారని తెలిపారు. ఎలాంటి సహాయం కావాలన్నా తనను సంప్రదించాలని సూచించారు. అనంతరం మాజీ ఉప సర్పంచ్ ఎర్ర లింగారెడ్డి గత కొన్ని నెలల క్రితం అనారోగ్యం తో మృతి చెందడంతో వారి కుటుంబ సభ్యులను పరామర్శించి అండగా ఉంటానని తెలిపారుకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు కూస రవీందర్ ,బోయినపల్లి ఏఎంసీ చైర్మన్ బోయిని ఎల్లేష్ యాదవ్ ,జెడ్పిటిసి మాజీ సభ్యుడు పులి లక్ష్మీపతి గౌడ్ నాయకులు జంగ సత్యం ,జంగం అంజయ్య ,నాగుల వంశీ కౌడగాని వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు

## ఎస్సైగా మోతిలాల్‌కు ప్రమోషన్ అభినందించిన సిరిసిల్ల జిల్లా ఎస్పీ



వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి మే 23 : బోయినపల్లి మండల కేంద్రంలో నీ పోలీస్ స్టేషన్లో ఏఎస్ఐ గా విధులు నిర్వహిస్తున్న మోతిలాల్ ఎస్సైగా ప్రమోషన్ పొందారు. ఈ సందర్భంగా ఎస్పీ మహేష్ బిగితే ఎస్సైగా ప్రమోషన్ పొందిన మోతిలాల్ ను షీల్డ్ సత్కరించిన ఎస్పీ మహేష్ గీతే పదోన్నతుల పోలీస్ లకు మరింత బాధ్యతను పెంచుతాయి

పదోన్నతులు జీవన శైలిని మార్చే విధంగా ఉత్సాహాన్ని కలిగిస్తాయి. బోయినపల్లి పోలీస్ స్టేషన్లో ఏఎస్ఐగా విధులు నిర్వహించిన మోతిలాల్ ఎస్సైగా ప్రమోషన్ రావడంతో జిల్లా ఎస్పీ మహేష్ బి గీతే సీల్డ్ తో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా ఎస్పి మాట్లాడుతూ.... పోలీస్ శాఖలో పదోన్నతులు మరింత బాధ్యతను పెంచుతాయని అన్నారు, పదోన్నతులు పొందిన పోలీస్ సిబ్బంది రెట్టింపు ఉత్సాహంతో ప్రజలకు సేవలు అందించాలని కోరారు. పోలీసు శాఖలో క్రమశిక్షణతో బాధ్యతగా విధుల పట్ల నిబద్ధతతో వ్యవహరించే ప్రతి ఒక్కరికీ తగిన గుర్తింపు,గౌరవ మర్యాదలు లభిస్తాయని తెలియజేశారు.



## కొడుకు ఆత్మ శాంతి కోసం అనాధాలకు పండ్లు, ఆర్థిక సహాయం అందజేసిన తల్లిదండ్రులు..

దంతాలపల్లి మే23(వాయిస్ టుడే):-కన్న కలలు నిజం చేసి జీవిత కాలం తోడు ఉండి తల్లిదండ్రులను కంటికి రెప్పలా కాపాడుకుంటాడు అనుకున్న కొడుకు ప్రమాద వశాత్తు మనకు అందనంత లోకాలకు వెళ్లిపోయేసరికి తల్లితండులు విగత జీవులై పోయారు.అయిన మనోధైర్యం తో ముందుకు సాగుతున్న వారు తమ కొడుకు ఆత్మకు శాంతి చేకూర్చాలని అనాధాలకు పండ్లు,ఆర్థికసహయం చేశారు.వివరాలలోకి వెళితే దంతాలపల్లి మండలంలోని బొడ్లాడ గ్రామానికి చెందిన కట్ల బాబు ఉమ దంపతుల కుమారుడు కీఎశేఎ వంశీ ఆత్మకు శాంతి చేకూర్చాలని పెద్ద ముప్పారం అమ్మఒడి అనాధ ఆశ్రమంలో వృద్ధులకు,పిల్లలకు పండ్లు పంపిణీ చేసి ఆర్థిక సహాయం అందజేశారు.



## తొర్రూరు మున్సిపాలిటీకి కొత్త జెసిబి రెండు స్వచ్ఛ ఆటోస్ వాటర్ ట్యాంకర్

### మున్సిపల్ కమిషనర్ శాంతికుమార్

వాయిస్ టుడే తొర్రూర్ మే 23: మున్సిపాలిటీకి కొత్త జెసిబి రెండు స్వచ్ఛ ఆటోస్ వాటర్ ట్యాంకర్ కొనుగోలు చేసినట్లు మున్సిపల్ కమిషనర్ శాంతికుమార్ అన్నారు. శుక్రవారం మున్సిపల్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ఫిఫ్టీన్ ఫైనాన్స్ నిధులతో నూతన జెసిబిని రెండు స్వచ్ఛ ఆటోస్ ఒక వాటర్ ట్యాంకర్ స్పెషల్ ఆఫీసర్ మరియు అడిషనల్ కలెక్టర్ లెనిన్ వత్సల్ టోపో ఆమోదం పొందిన తర్వాతనే జెసిబి స్వచ్ ఆటోస్ వాటర్ ట్యాంకర్ కొనుగోలు చేసినట్లు తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జంగిల్ కటింగ్ పైప్లైన్ల లీకేజీలు మరియు డంపింగ్ యార్డ్ నిర్వహణకు కచ్చా డ్రైన్ మరియు నూతన పైపులైన్ నిర్వహణకు ఉపయోగపడుతుందని జెసిబి ని కొనుగోలు చేసినట్లు తెలిపారు. వీటిని సిడిఎం ఏ అప్రూవల్ పొందిన హాకా నుండి కొనుగోలు చేయడం జరిగిందని అన్నారు. ఎమ్మెల్యే యశస్విని రెడ్డి చేతుల మీదుగా వీటిని ప్రారంభించనున్నట్లు తెలిపారు ప్రతి ఒక్కరూ మున్సిపాలిటీ అభివృద్ధికి సహకరించాలని అన్నారు. రానున్న రోజుల్లో మున్సిపాలిటీని మరింత అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఏఈ రంజిత్. మేనేజర్ కట్ట స్వామి. హెల్త్ అసిస్టెంట్ రాజు. సీనియర్ అసిస్టెంట్ రాజయ్య. పట్టాభి కనకరాజు. సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# ముదిగొండలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు



ముదిగొండ మండలం 22 వాయిస్ టుడే : గురువారం ముదిగొండ మండల పరిధిలోని పమ్మి రైతు వేదికలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు అనే కార్యక్రమాన్ని కృషి విజ్ఞాన కేంద్రం, వైరా వారు మరియు వ్యవసాయ శాఖ, ఖమ్మం జిల్లా వారి సహకారంతో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో వైరా కృషి విజ్ఞాన కేంద్రం, ప్రోగ్రాం కోఆర్డినేటర్, డా. కే. రవి కుమార్ మాట్లాడుతూ తక్కువ యూరియా వాడండి – సాగు ఖర్చును తగ్గించండి అని అలాగే అవసరం మేరకు రసాయనాల ను వినియోగించండి – నేల తల్లి ఆరోగ్యాన్ని కాపాడండి పంట మార్పిడిని పాటించండి – సుస్థిర ఆదాయాన్ని పొందండి మరియు రశీదులను భద్రపరచండి– కష్టకాలం లో నష్ట పరిహారాన్ని పొందండి అనే అంశాలపై అవగాహన కల్పించారు. అదేవిదంగా డా. వి. చైతన్య, ఉద్యాన శాస్త్రవేత్త సాగు నీటిని ఆదా చేయండి – బావితరాలకు అందించండి మరియు చెట్లను పెంచండి – పర్యావరణాన్ని కాపాడండి అనే అంశాలపై వివరించారు. ఈ కార్యక్రమానికి అతిథిగా పాల్గొన్న మాజీ ఎంపీపీ సామినేని. హరిప్రసాద్ మాట్లాడుతూ పంట వైవిధ్యకరణ చేపట్టాలని ముఖ్యంగా ఆయిల్ పామ్ పంటను సాగు చేయాలని తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో ముదిగొండ వెటర్నరీ డాక్టర్. అశోక్ మాట్లాడుతూ పశువుల పెంపకం మరియు పశుగ్రాసం ఏ విదంగా పెంచుకోవాలో రైతులకు తెలియపరిచారు. ఈ కార్యక్రమం లో ఉద్యాన అధికారి విష్ణు మాట్లాడుతూ రైతులకు పామ్ ఆయిల్ సాగు పై, ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకం, సబ్సిడీ గురించి వివరించారు. రైతులు కూరగాయల పంటల సాగు వైపు మొగ్గు చూపాలని ఉద్యానవన శాఖ అందిస్తున్న ప్రోత్సాహకాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్ ఆఫీసర్, ఫార్మర్స్ ట్రైనింగ్ సెంటర్ నుండి విచ్చేసిన అరుణ జ్యోతి శాస్త్రవేత్తల సలహాలు సూచనలను పాటించి అధిక దిగుబడులను పొందాలని తెలిపారు అరుణ కుమారి వ్యవసాయ అధికారి, ఎఫ్ టి సి, ఖమ్మం రైతులు పత్తి మరియు వరి కొయ్యలను కాల్చడం పై అవగాహన మరియు విత్తనాలు కొన్నప్పటి రసీదు లను భద్రపరుచుకోవాల్సిన ఆవశ్యకతను వివరించారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్య లో ముదిగొండ, పమ్మి క్లస్టర్ రైతులు పాల్గొని వారి సమస్యలకు, సందేహాలను శాస్త్రవేత్తలను అడిగి సమాధానాలను తెలుసు కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి సరిత మాట్లాడుతూ రైతులు అవగాహన కార్యక్రమాలని సద్వినియోగ పరచు కావాలని మేలైన దిగుబడులు సాధించాలని తెలిపారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ సామినేని హరి ప్రసాద్,ఏఈఓ లిఖిత నాల్గవ సంవత్సరం చదువుతున్న వ్యవసాయ విద్యార్థినులు,రైతులు తదితరులు పాల్గొన్నారు.



## జిపిఓ పరీక్షను సమర్థవంతంగా నిర్వహించాలి: కలెక్టర్ సత్య శారదా

వరంగల్ ( వాయిస్ టుడే ) మే 23 : గ్రామపాలన అధికారులు(జీపీవో) పరీక్షను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో జీపీవో పరీక్షలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 25న ఉదయం 10:30 నుంచి మధ్యాహ్నం 1:30 గంటల వరకు జరిగే పరీక్షకు 198 మంది అభ్యర్థులు పరీక్షలు రాస్తున్నారని తెలిపారు. వరంగల్ లోని ఇస్లామీయ జూనియర్ కళాశాలలో పరీక్ష జరుగుతుందని పేర్కొన్నారు. అభ్యర్థులు హాల్ టికెట్లపై హెచ్‌వోడీ అటెస్టు చేయించాలన్నారు. అలాగే ఐడీ ప్రూఫ్ తీసుకొని పరీక్షకు హాజరు కావాలని, పరీక్ష కేంద్రంలో పోలీసు బందోబస్తు ఉంటుందని తెలిపారు. డిఆర్ ఓ పరీక్షను పర్యవేక్షిస్తారన్నారు. సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. డీఎంహెచ్‌వో ఆరోగ్య శిబిరం, నిరంతరాయ విద్యుత్, మునిసిపల్ శాఖలకు పారిశుద్ధ్యం పనుల కేటాయింపులు చేశారు.

ఆదనవు కలెక్టర్ సంధ్యారాణి, డి ఆర్ ఓ విజయలక్ష్మి, జిడబ్ల్యూఎంసీ కమిషనర్ డాక్టర్ అశ్వినీ తానాజీ వాఖేడే, డిఎం హెచ్ ఓ , సాంబశివరావు, ఎన్పిడిసిల్ ఎస్ఈ, బల్దియా హెల్త్ ఆఫీసర్ రాజేష్, కళాశాల వైస్ ప్రిన్సిపల్ అర్షియా తబస్సుమ్, ఏవో విశ్వ ప్రసాద్ , తహసీల్దార్ ఇక్బాల్, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## పేదలకు దుస్తులు పంపిణీ చేసిన గరిడేపల్లి



ఖమ్మం , మే 23 ( వాయిస్ టుడే ): తినడానికి తిండి ၊ ఉండడానికి ఇల్లు ၊ కట్టుకోవడానికి బట్ట అనేది ప్రతి మనిషి యొక్క జీవితానికి అవసరమని న్యూ లక్ష్య స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు గరిడేపల్లి సత్యనారాయణ అన్నారు.. శుక్రవారం న్యూ లక్ష్య స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఖమ్మం లో పేదలకు బట్టలు పంపిణీ చేయడం జరిగింది.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ సంపాదనలో పేదల కోసం 10 శాతం తగ్గకుండా ఖర్చు చేయాలని ఆయన పిలుపునిచ్చారు.. అలా సమాజ అభివృద్ధి జరుగుతుందని ఆయన పేర్కొన్నారు.. పిల్లలు – వృద్ధులు – అనాథలు పేదలు సమాజమే వారికి అండగా ఉండాలని ၊ పోషించాలని ఆయన అన్నారు..సమాజాభివృద్ధిలో స్వచ్ఛంద సంస్థలు కీలక పాత్ర పోషిస్తున్నాయని ఆయన తెలిపారు.. ఈ కార్యక్రమంలో శ్రీను రవి వెంకట్ వినీల దుర్గ శ్రావణి ఇంకా తదితరులు పాల్గొన్నారు.

## నామా నాగేశ్వరరావు సంతాపం



ఖమ్మం, మే 23 ( వాయిస్ టుడే): మాజీ సర్పంచ్ కొమ్మూరి గోపాలరావు మాతృమూర్తి మృతి %–% మాజీ ఎంపీ నామ సంతాపంలి తెలిపారు. ఎర్రపాలెం మండలం రామాపురం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ కొమ్మూరి గోపాలరావు మాతృమూర్తి సుశీలమ్మ శుక్రవారం కన్నుమూశారు. ఈ వార్త తెలుసుకున్న బీఆర్ఎస్ పార్టీ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు ఒక ప్రకటనలో సంతాపం తెలిపారు. సుశీలమ్మ మృతి పట్ల విచారం వ్యక్తం చేసిన ఆయన, గోపాలరావు కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ విషాద సమయంలో కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని ఆకాంక్షించారు.



## ముదిగొండ తెదేపా నూతన కార్యవర్గం ఎన్నిక

ముదిగొండ మండలం మే 23 వాయిస్ టుడే : శుక్రవారం తెలుగుదేశం పార్టీ ముదిగొండ మండల సర్వసభ్య సమావేశం మండల కన్వీనర్ కనపర్తి వీరబాబు అధ్యక్షతన జరిగింది ఈ సమావేశానికి ఖమ్మం పార్లమెంట్ కన్వీనర్ డాక్టర్ వాసిరెడ్డి రామనాథం ముఖ్యఅతిథిగా హాజరైన ఈ సమావేశానికి నియోజకవర్గ పరిశీలకులు గుత్తా సీతయ్య హాజరై మండలంలోని అన్ని గ్రామ శాఖల కమిటీలను ఏర్పాటు చేసుకున్నందుకు నాయకులకు అందరికీ ధన్యవాదాలు తెలియజేశారు. అనంతరం డాక్టర్ వాసిరెడ్డి రామనాథం మాట్లాడుతూ మండలంలో పార్టీకి మంచి భవిష్యత్తు ఉందని, కార్యకర్తలు అందరూ కష్టపడి పని చేస్తే విజయం మనదే అన్నారు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో పార్టీ సత్తా చాటాలని కోరారు. అనంతరం నూతన మండల కమిటీని ఎన్నుకోవడం జరిగింది కమిటీ అధ్యక్షులుగా కనపర్తి వీరబాబు, ప్రధాన కార్యదర్శిగా సురేష్ తొ పాటుగా 8 మంది కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది. ఈ సమావేశంలో ఈ సమావేశంలో పార్టీ బోనకల్ మండల పార్టీ అధ్యక్షులు రావుట్ల సత్యనారాయణ, బొడ్డు రామారావు, నాదెళ్ల వీరబాబు, నెల్లూరు గోవిందు, తాళ్ల రామయ్య, వడ్డే శ్రీనివాస, బండ్ల వెంకటేశ్వర్లు, గుంజలూరి వెంకన్న, బొడ్డు వెంకటేశ్వర్లు, మార్తి భరత్, కొండమీద నాగేశ్వరావు, పీర్ సాహెబ్, గోవిందు, నారపొంగు వీరబాబు, వేల్పుల రాముడు తదితరులు పాల్గొన్నారు.



## పెద్దమ్మ తల్లి గుడికి భారీగా విరాళం అందజేత

వాయిస్ టుడే తొర్రూర్ మే 23: మహబూబాబాద్ జిల్లా తొర్రూర్ మండలంలోని గుర్తురు గ్రామంలో గల స్థానిక ముదిరాజుల కులదైవమైన పెద్దమ్మ తల్లి గుడి నిర్మాణం కోసం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉమ్మగాని పద్మ– ఏల్లగౌడ్. దంపతులు 1లక్ష వేయ్యి 116ల రూపాయలను గుడికి విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా వారు తిరువూ 16పండుగలొ పాల్గొని పెద్దమ్మ తల్లి విగ్రహానికి పాలాభిషేకం,పుష్పాభిషేకం చేసి,పూలమాలవేసి టెంకాయ కొట్టడం జరిగింది. తదనంతరం గ్రామంలోని ముదిరాజ్ కులస్తులంత కలిసి ఆదంపతులకు శాలువా కప్పి సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా ముదిరాజ్ కులస్తులు సంయుక్తంగా పెద్దమ్మ తల్లి గుడి నిర్మాణానికి ముందుకు వచ్చి ఆర్థిక సాయం చేసిన ఉమ్మగాని పద్మ– ఎల్లగౌడ్ దంపతులకు మనస్ఫూర్తిగా అభినందనలు తెలియజేస్తున్నామని పేర్కొంటూ ఆ పుణ్య దంపతులకు మా కులదైవమైన పెద్దమ్మ తల్లి ఆశీస్సులు నిండుగా ఉండాలని కోరుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘ సభ్యులు పాల్గొన్నారు.



## బిజెపి తొర్రూరు రూరల్ (గ్రామీణ) మండలం నూతన కార్యవర్గం నియామకం

వాయిస్ టుడే తొర్రూర్ మే 23 : తొర్రూరు రూరల్ మండలం నూతన కార్యవర్గాన్ని బిజెపి అసెంబ్లీ కన్వీనర్, తొర్రూరు రూరల్ మండలం కమిటీ సంరచన ఇంచార్జి పూసాల శ్రీమాన్ ప్రకటించడం జరిగింది. ఈకార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రచ్చ కుమార్ జిల్లా కౌన్సిల్ సభ్యులు పల్లె కుమార్, జిల్లా నాయకులు దేవరకొండ విష్ణు వర్ధన్ చారి గుండా సురేష్, మర్క సందీప్ బండి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. తొర్రూరు రూరల్ మండల పార్టీ అధ్యక్షునిగా గట్టు రాంబాబు (అమ్మాపురం) ఉపాధ్యక్షులు గా 1) దాసరి ఉమేష్(గుర్తూరు ) 2)సిరిపాటి విశాల్ (అమ్మాపురం) 3)దాసరోజు సంతోష్ (పోలేపల్లి) 4)వేల్పుగొండ రవితేజ (చీకటయపాలెం) ప్రధాన కార్యదర్శులుగా: 1) కొండా యాకన్న (వెంకటాపురం) 2) గుగులోత్ భాస్కర్ నాయక్ (కొమ్మనపల్లి) కార్యదర్శులు గా: 1) తాడిశెట్టి నవీన్ (పటేల్ గూడెం) 2)గొనె మహేష్ (కంఠయపాలెం) 3) రంగు కుమార్ (ఖానాపురం) 4) భూక్యా నరేందర్ (అమర్ సింగ్ తండా) కోశాధికారి గా: మేడి సామంత్(సోమారం) తోపాటు మండల కార్యవర్గ సభ్యులుగా 34 మందిని కార్యవర్గ సభ్యులుగా నియమించడం జరిగింది.




## నగరంలో భారీగా గంజాయి పట్టివేత

వరంగల్ ( వాయిస్ టుడే ) మే 23: వరంగల్ యాంటీ నార్కోటిక్స్ పోలీసులు నమ్మదగిన సమాచారం తో కోటి రూపాయలు విలువ చేసే 210 కిలోల 760 గ్రాములు నిషేదిత ఎండు గంజాయి నీ నగరం లోని ఉర్సు గుట్ట ప్రాంతం లో శుక్రవారం ఉదయం పట్టుకున్నారు. ఈ సందర్భంగా వరంగల్ ఆటో నగర్ లోని నార్కోటిక్స్ పోలీస్ స్టేషన్ నిర్వహించిన విలేకరుల సమావేశం వివరాలు వెల్లడిస్తూ ఆంధ్రప్రదేశ్ లోని అడవి అన్నవరం కి చెందిన విరోధుల శ్రీను అనే వ్యకి ఆంధ్రప్రదేశ్ లో తక్కువ ధరకు గంజాయి నీ కొనుగోలు చేసి అక్కడ నుండి బయలుదేరి ఖమ్మం లో భాస్కర్, రాము, వినోద్ లతో కలిసి, మరిపెడ–తొర్రూరు–వరంగల్ మీదుగా అక్రమంగా తరలించుతూ హైదరాబాద్ లో అమ్మడానికి వెళ్తుండగా అదుపులోకి తీసుకోవడం జరిగినదని తెలిపారు. నమ్మదగిన సమాచారం తో ,సి ఐ రవీందర్ ఆదేశాల మేర ఎస్ ఐ రాజు మరియు సిబ్బంది ఉర్సు గుట్ట జంక్షన్ వద్ద గంజాయి ట్రాక్టర్ ను పట్టుకొని అమ్మడానికి వెళు తున్న నలుగురు నిందితులను, ట్రాక్టర్ లో ఉన్న 105 ప్యాకెట్లు సుమారు 210 కిలోలు 760 గ్రాములు గల గంజాయిని స్వాధీనం చేసుకొని, ట్రాక్టర్ మరియు ట్రాక్టర్ కి పైలట్ గా ఉన్న షిఫ్ట్ కార్ ను, నిందితుల దగ్గర ఉన్న 5 సెల్ ఫోన్స్ ని స్వాధీనపరచుకోవడం జరిగింది. నిందితులపై వరంగల్ నార్కోటిక్స్ పోలీస్ స్టేషన్ %ఖీ×=% నమోదు చేసి నిందితులను జుడిషియల్ కస్టడీ కి పంపించడం జరుగుతుందనీ డి ఎస్ పి కే సైదులు తెలిపారు. గతంలో గుగులోతు భాస్కర్ కేతావత్ రాము నాయక్, కొర్ర వినోద్ కుమార్ పైన ఇంతకు ముందు వివిధ పోలీస్ స్టేషన్ లలో గంజాయి కి సంబందించిన కేసు లు ఉన్నట్లు తెలిపారు. నిందితులను పట్టుకోవడంలో ప్రతిభ కనపరిచిన ఇన్స్పెక్టర్ రవీందర్, ఎస్సైలు శ్రీకాంత్ రాజు, మొగిలి హెడ్ కానిస్టేబుల్ లు రంగయ్య, నిరంజన్, సోమలింగం, శ్రీనివాస్, కానిస్టేబుల్ లు రాజు, కే.శ్రీనివాస్ బి. శ్రీనివాస్ ఎం రాజేష్, పి విజయ్, రహీం,కుమారస్వామి సంపత్, సతీష్, సునీల్ ల ను డీఎస్పీ కే.సైదులు అభినందించారు.

## ఖమ్మం గాంధీ చౌక్‌లో చల్లని చిక్కటి మజ్జిగ వితరణ



ఖమ్మం, మే 23 ( వాయిస్ టుడే): ఖమ్మం పట్టణ గాంధీ చౌక్ వరసిద్ధి సాయిబాబా ఆలయ నిర్వహకులు, కమిటీ ఆధ్వర్యంలో మండు వేసవిలో చల్లని చిక్కటి మజ్జిగ విచారణ కార్యక్రమం చేపట్టారు. చైర్మన్ వేములపల్లి వెంకటేశ్వరరావు పర్యవేక్షణలో గాంధీ చౌక్ హనుమాన్ విగ్రహం వద్ద రహదారులకు, పాదచారులకు నిస్వార్థంగా చల్లని చిక్కటి మజ్జిగ అందిస్తూ దాహార్తిని తీర్చే మానవీయ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు, ఈ కార్యక్రమానికి దాతలు కూడా సహకరిస్తున్నారు. కాగా సేవా కార్యక్రమం లో సూర్యనారాయణ, జగన్ నిరంజన్ ప్రసాద్ ఇతరులు సేవా భావంతో మజ్జిగ పంపిణీలో సహకరిస్తున్నారు.

# చెక్ పోస్ట్‌లను తనిఖీ చేసిన అడిషనల్ డీసీపీ లా & ఆర్డర్

## పశువుల రవాణా విషయంలో నిబంధనలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు




ఖమ్మం , మే 23 ( వాయిస్ టుడే): పశువుల అక్రమ రవాణా నియంత్రణకు జిల్లా సరిహద్దులలో ఏర్పాటు చేసిన చెక్ పోస్టులను అడిషనల్ డీసీపీ లా & ఆర్డర్ ప్రసాదరావు ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు. పశువుల అక్రమ రవాణా నియంత్రణలో భాగంగా పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు వైరా మండలం పాలడుగులో ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్ ను శుక్రవారం సందర్శించిన అడిషనల్ డీసీపీ పోలీస్ అధికారులకు పలు సూచనలు చేశారు.

ఈ సందర్భంగా అడిషనల్ డీసీపీ మాట్లాడుతూ... అక్రమ రవాణా నియంత్రించేందుకు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన చెక్‌పోస్టులలో 24x7 నిరంతర పర్యవేక్షణ వుండాలని అన్నారు. పశువులను రవాణాచేసే ప్రతి వాహనానికి తగు నిర్ధారిత ప్రమాణిక పత్రాలు (వాలిడ్ డాక్యుమెంట్స్) నియమ, నిబంధనలను క్షుణ్ణంగా పరిశీలించాలని ఆదేశించారు. సరైన పత్రాలు వారి వెంట ఉన్నాయనే విషయాన్ని పరిశీలించి అనుమతించాలని, అక్రమ రవాణా చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

పశువుల అక్రమ రవాణాను పోలీసులు మినహా ఏ సంస్థలు/ కార్యకర్తలు వాహనాలను స్వయంగా ఆపకూడదని, నిబంధనలు విరుద్ధంగా అక్రమ రవాణా జరిగితే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. చట్టాన్ని ఏవరు కూడా తమ చేతుల్లోకి తీసుకొని శాంతిభద్రతలకు విఘాతం కల్పించే పరిస్థితులు తీసుకొనిరావద్దని అన్నారు.

ఏదైనా సమస్య వుంటే పరిష్కారానికి పోలీస్ అధికారులు నిరంతరం అందుబాటులో వుంటారని అన్నారు. ఎవరైనా చట్టవిరుద్ధమైన చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని అన్నారు. సరిహద్దు చెక్ పోస్టుల తనిఖీలే కాకుండా జిల్లా కేంద్రంలో సైతం ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తారని అన్నారు. ఎవరైనా అక్రమ రవాణా చేస్తూ పట్టుబడితే వారి వాహనాలు సీజ్ చేస్తారని అన్నారు. బక్రీద్ పర్వదినాన్ని పురస్కరించుకొని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు ఆస్కారం లేకుండా,మత సామరస్యంతో జరుపుకునేలా అవసరమైన చోట్ల కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.



## నూతన వధూవరులను ఆశీర్వదించిన పెద్దలు

హైదరాబాద్/ సూర్యాపేట ,మే23 (వాయిస్ టుడే ప్రతిని): సూర్యాపేట జిల్లా ,నడిగూడెం మండల వాసి,తెలంగాణ సాహిథీ అకాడమీ మాజీ చైర్మన్, హైదరాబాద్ బుక్ ఫెయిర్ అధ్యక్షులు, బీసీ కమిషన్ మాజీ సభ్యులు, జూలూరి గౌరీ శంకర్ కుమారుడు శివసాగర్ అనూజా, పెళ్లి సందర్భంగా హైదరాబాద్ నాగోల్ బండ్లగూడ పి ఎం ఆర్ కళ్యాణ మండపంలో నూతన వధూవరులను, బిఆర్ఎస్ నాయకులు , కేటీఆర్, హరీష్ రావు, రాజ్యసభ సభ్యుల రవిచంద్ర, కోదాడ ఎమ్మెల్యే ఉత్తం పద్మావతి రెడ్డి,వినోద్, బూడిద బిక్షమయ్య గౌడ్, గాదరి కిషోర్, బొల్లం మల్లయ్య యాదవ్, ఆర్థిక విశ్లేషకులు అందే సత్యం,ప్రోగ్రెసివ్ జర్నలిస్ట్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఏనుగుల వీరాంజనేయులు, ప్రెస్ అకాడమీ మాజీ చైర్మన్లు అల్లం నారాయణ, దేవులపల్లి అమర్ ,సిపిఐ, సిపిఎం మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి, పల్లా వెంకటరెడ్డి,కాంగ్రెస్ పార్టీ నాయకులు కేశవరావు, పూ ట ం పురుషోత్తం,ఆవుల రామారావు, పందిరి నాగిరెడ్డి ,ఎస్ఎస్ రావు,వివిధ పార్టీలకు చెందిన నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, జర్నలిస్టులు నరసయ్య, సంపత్, హరి కిషన్, బంగారు, వీరాంజనేయులు,జర్నలిస్టు సంఘ నాయకులు, నూతన వధూవరులను ఆశీర్వదించారు.



## హుజూర్ నగర్‌లో టీజేఎఫ్ పోస్టర్ ఆవిష్కరణ 31న చలో హైదరాబాద్

హుజూర్ నగర్ మే 23 (వాయిస్ టుడే ప్రతినిధి): తెలంగాణ రాష్ట్ర సాధనలో జర్నలిస్టుల పాత్ర గొప్పదని, తెలంగాణను సాకారం చేసిన ఘనత జర్నలిస్టులకు దక్కిందని టీయూడబ్ల్యుజే సూర్యాపేట జిల్లా అధ్యక్షులు వజ్జే వీరయ్య అన్నారు. శు క్రవారం హుజూర్ నగర్ పట్టణంలో ఈ నెల 31 న హైదరాబాద్ లో జరిగే టీజేఎఫ్ రజతోత్సవ పోస్టర్ ను ఆవిష్కరించి మాట్లాడారు. జర్నలిస్టులు తమ వృత్తి ని సైతం లెక్కచేయకుండా పోరాడి తెలంగాణ సాకారం చేశారన్నారు. రాష్ట్ర అధ్యక్షులు, మీడియా అకాడమీ మాజీ చైర్మన్ అల్లం నారాయణ ఆధ్వర్యంలో జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం జరిగే పోరాటాలలో ముందుతామన్నారు.... ఈ కార్యక్రమంలో జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షుడు పి శ్యామ్ సుందర్ రెడ్డి.. నేషనల్ కౌన్సిల్ సభ్యులు సురేష్ గౌడ్...హుజూర్ నగర్ ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు త్రిపురం రమేష్ రెడ్డి, దుగ్గి ఉషశ్రీ, దొంతగాని రాజా రమేష్, ధూళిపాళ శ్రీనివాస రావు, ఎస్ఎమ్ రఫీ, జెట్టి తేజస్, వట్టికూటి మహేష్ ఒగ్గు విశాఖ బొడ్డు గోవిందరావు కీత సుధాకర్ తేళ్ల రవి తదితరులు పాల్గొన్నారు.

## ప్రధానోపాధ్యాయులు ప్రభుత్వ విద్యారంగానికి మూల స్తంభాలు



భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే మే23: జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ప్రధానోపాధ్యాయులు ప్రభుత్వ విద్యా రంగాన్ని నిలబెట్టడంలో కీలక పాత్ర పోషించాలని, వారు పాఠశాల నాయకులుగా ఉపాధ్యాయులకు అకాడమిక్ మార్గదర్శకత్వం వహిస్తూ విద్యార్థిని విద్యార్థుల పట్ల సానుకూల దృక్పథంతో ఉంటూ నాణ్యమైన విద్యను పిల్లలకి అందించడంలో నిజమైన నాయకులుగా ఎదగాలని సూచించారు. కొత్తగూడెంలోని జిల్లా విద్యా శిక్షణా కేంద్రంలో గత నాలుగు రోజులుగా జరుగుతున్న ప్రధానోపాధ్యాయుల వృత్యంతర శిక్షణా కార్యక్రమాన్ని సందర్శించిన ఆయన మాట్లాడుతూ ప్రధానోపాధ్యాయులు మనసుపెట్టి పనిచేస్తే సాధించలేని కార్యం ఏది ఉండదని, పాఠశాలలో సమాజ భాగస్వామ్యం పెంచుతూ పిల్లలకు నాణ్యమైన విద్యను అందించడంలో తమ పాత్ర పోషించాలని కోరారు. అంతకుముందు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పాత పాల్వంచలో జరుగుతున్న జీవశాస్త్ర ఉపాధ్యాయుల శిక్షణ శిబిరాన్ని సందర్శించి మనుషుల నివాసానికి అనుకూలమైన ఈ భూగ్రహాన్ని రక్షించడంలో జీవశాస్త్ర ఉపాధ్యాయులు కీలక పాత్ర పోషించాలని జీవశాస్త్రం చదవటం అంటే కేవలం డాక్టర్ గా స్థిరపడటం అనే ఒక అపోహ నుండి బయటపడి ఎన్నో వినూత్నమైన కోర్సులను అధ్యయనం చేస్తూ మానవాళికి అవసరమైన సహజ సిద్ధమైన ఆహార పదార్థాలను మొక్కల ద్వారా అందించడం ఒక ప్రధాన బాధ్యతగా తీసుకోవాలని కోరారు. శిక్షణలో నేర్చుకున్న అంశాలను తరగతి గదిలో వినియోగించి విద్యార్థులకు మంచి నాణ్యమైన విద్యను అందించాలని ఉద్భోదించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి ఏ. నాగరాజశేఖర్, జీవశాస్త్ర శిక్షణా కేంద్ర ఇంచార్జ్ ఏ. పద్మలత, రాష్ట్ర పరిశీలకులు శ్రీహరి, రిసోర్స్ పర్సన్లు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## జేజమ్మకు కేంద్రప్రభుత్వంనుంచి కీలక బాధ్యతలు

**- హార్శ్యం వ్యక్తం చేసిన బంగ్ల లక్ష్మికాంత్ రెడ్డి.**



మక్తల్ మే 23 వాయిస్ టుడే ప్రతినిధి: ఫుడ్ కార్పొరేషన్ అఫ్ ఇండియా కన్సల్ టేటివ్ కమిటీ తెలంగాణ చైర్పర్సన్ గా మహబూబ్నగర్ పార్లమెంట్ సభ్యురాలు శ్రీమతి డీకే అరుణమ్మ గారిని నియమించి కీలక బాధ్యతలు ఇవ్వడం సంతోష దాయకమని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బంగ్ల లక్ష్మికాంత్ రెడ్డి గారు హార్శ్యం వ్యక్తం చేసారు. శ్రీ నరేంద్రమోడీ గారి అడుగు జాడల్లో నడుస్తూ వక్ఫ్ బోర్డు విజయవంతం కావడంలో కీలక పాత్ర పోసించిన జేజమ్మ గారికి FCI తెలంగాణ రాష్ట్ర కమిటీ బాధ్యతలు అప్పగించడం, FCI బలోపేతం కావడానికి శ్రీమతి అరుణమ్మ గారి కృషి ఎంతో అవసరమని గుర్తించి పదవి కట్టబెట్టడం ఆనందదాయకమని బంగ్ల లక్ష్మికాంత్ గారు అన్నారు. ఆహార ఉత్పత్తులు, ధాన్యం సేకరణలో నూతన ఒరవడిని తీసుకొచ్చి తెలంగాణ పేరును దశదిశల తీసుకపోయే విదంగా కృషి చేసే జేజమ్మకు జేజేలు పలుకుతూ,

# దివ్యాంగుల వయోవృద్ధుల జిల్లా స్థాయి కమిటీ సమావేశం



భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే మే,22 : జిల్లా కలెక్టర్ అధ్యక్షతన దివ్యాంగుల జిల్లా స్థాయి కమిటీ సమావేశం వయోవృద్ధుల జిల్లా స్థాయి కమిటీ సమావేశ%శీ% ఐ.డి.ఓ.సి సమావేశ మందిరం నందు నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ మాట్లాడుతూ దివ్యాంగులైన చిన్నపిల్లలకు విద్య ముఖ్యమని, డిస్టిక్ ఎర్లీ ఇంటర్వెన్షన్, స్పెషల్ ఎడ్యుకేషన్, ఐ.ఈ.డి. స్కూల్స్ నందు మౌలిక సదుపాయాలు కల్పిస్తామని జిల్లా విద్యాశాఖ, ఐసిడిఎస్ అధికారులు శ్రద్ధ వహించి దివ్యాంగ పిల్లలను గుర్తించి పాఠశాలకు పంపే విధంగా తమ చర్యలు తీసుకోగలరని తెలిపారు. ఆర్.బి.కే.ఎస్. వాహనం ద్వారా చెక్ అప్స్, హోం విజిట్స్, ఎడ్యుకేషన్, భవిత స్కూల్స్ ద్వారా అలవెన్సులు, స్కాలర్షిప్లు మంజూరు చేస్తారని, వాటిని కచ్చితంగా అమలు చేసేటట్లు చూస్తామని, అన్ని సంక్షేమ పథకాలలో ఐదు శాతం రిజర్వేషన్ అమలు చేస్తామని, బ్యాక్లాగ్ వేకెన్సీస్ నింపుటకు చర్యలు తీసుకుంటామని, యూ.డి.ఐ.డి. కార్డులు మంజూరు చేయుటకు , సదరు సమస్యలను పరిష్కరించుటకు చర్యలు తీసుకుంటామని, జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా అర్హులైన దివ్యాంగులకు పనులు కల్పిస్తామని, అన్ని ప్రభుత్వ ప్రైవేటు కార్యాలయాలు నందు ర్యాంపులు లేని చోట ర్యాంపులు ఉండేలా చర్యలు తీసుకుంటామనీ, సివిల్ సప్లై డిపార్ట్మెంట్ ద్వారా అంత్యోదయ కార్డులు జారీ చేసే విధంగా చర్యలు తీసుకుంటామని, బ్యాటరీ ఆపరేటర్ సైకిల్స్ రిపేర్ చేయుటకు టెక్నీషియన్లను నియమిస్తామని, ప్రధానమంత్రి జీవనజ్యోతి భీమా యోజన ప్రధానమంత్రి సురక్ష భీమా యోజన వంటి ఇన్సూరెన్స్ స్కీమ్స్ సద్వినియోగం చేసుకోగలరని తెలిపారు. జిల్లా వయోవృద్ధుల కొరకు ఆస్పత్రుల్లో మౌలిక సదుపాయాలు కల్పించే విధంగా వెల్నెస్ సెంటర్ ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటామని, జిల్లాలోని అన్ని మండలాలలో ఆయుర్వేదిక్ క్యాంపులు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటామని, వయోవృద్ధులకు సహాయ సహాయ ఉపకరణములు కొరకు ప్రత్యేక క్యాంపులు ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. తల్లిదండ్రుల వయోవృద్ధుల పోషణ లు సంక్షేమ చట్టం ద్వారా వయో వృద్ధులకు రక్షణ కల్పిస్తామని, మెయింటినెన్స్ ట్రిబ్యునల్ ద్వారా కేసులు త్వరగా పరిష్కారం అయ్యేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రోహిత్ రాజ్ జిల్లా ఎస్పీ, , వేణుగోపాల్ అడిషనల్ కలెక్టర్, డి.అనసూర్య ఎస్సీ డెవలప్మెంట్ ఆఫీసర్, ఎస్.జయలక్ష్మి అడిషనల్ డిఎంహెచ్ఓ, సిహెచ్ రాజేష్ మెప్మా పీడి, జిల్లా ఉపాధి కల్పనాధికారి కే.శ్రీ రామ్, జిల్లా ఇండస్ట్రియల్ ఆఫీసర్ మధుసూదన్ రెడ్డి, ఈ.ఇందిరా బీసీ డెవలప్మెంట్ ఆఫీసర్, కే. సంజీవరావు జిల్లా మైనారిటీ వెల్ఫేర్ ఆఫీసర్, డి మధు ఆర్డిఓ కొత్తగూడెం, డి. దామోదర్ రావు ఆర్డీవో భద్రాచలం, ఈడి ఎస్సీ కార్పొరేషన్ ఆర్ ఉపేందర్, జిల్లా సంక్షేమ అధికారి స్వర్ణలత లెనినా, సిడిపివోలు, జిల్లా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## మద్యం సేవించి లారీలు నడుపుతూ పట్టుబడితే కఠిన చర్యలు

**రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలి**

**డ్రైవర్లతో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న**

**కొత్తగూడెం డిఎస్పి అబ్దుల్ రెహమాన్**



భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే మే23: జిల్లా వ్యాప్తంగా రోడ్డు ప్రమాదాలను నివారించడంలో భాగంగా జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాల మేరకు కొత్తగూడెం డిఎస్పీ అబ్దుల్ రెహమాన్ కొత్తగూడెం టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని 3 ఇంక్లైన్ లారీ యూనియన్ ఆఫీస్ ప్రాంగణంలో అక్కడ ఉన్న లారీ డ్రైవర్లకు అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది.రోడ్డు ప్రమాదాల నివారణ కొరకు డ్రైవర్లు రోడ్డు భద్రతా నియమాలను పాటిస్తూ బాధ్యతగా మెలగాలని సూచించారు.మద్యం సేవించి వాహనాలను నడపకూడదని తెలిపారు.నిద్రలేమితో వాహనాలను నడిపితే ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉందని అన్నారు.ఎప్పటికప్పుడు తమ వాహనాల ఇంజన్లు,టైర్లు చెక్ చేసుకోవాలని తెలిపారు.సెల్ఫోన్ డ్రైవింగ్ చేయకూడదని సూచించారు.మితిమీరిన వేగంతో వాహనాలను నిర్లక్ష్యంగా నడుపుతూ రోడ్డు ప్రమాదాలకు కారణమయ్యే వ్యక్తులను,వాహనాలను చట్ట ప్రకారం కోర్టుకు తరలించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వన్టౌన్ ఇన్స్పెక్టర్ కరుణాకర్,2టౌన్ ఎస్సై కిషోర్ సిబ్బంది పాల్గొన్నారు.



## పలు శుభకార్యాలలో పాల్గొన్న మాజీ మున్సిపల్ చైర్మన్ శ్రీనివాస్

హుజూర్ నగర్ మే 23 (వాయిస్ టుడే ప్రతినిధి): హుజూర్ నగర్ పట్టణంలోని మాజీ మున్సిపల్ కౌన్సిలర్ చింతకాయల రంగమ్మ రాము కుమారడు సాయి వివాహ శుభకార్యంలో మరియు హుజూర్నగర్ లో స్వర్ణ వేదిక ఫంక్షన్ హాల్ లో మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్ జక్కుల శంబయ్య కుమార్తె రిసెప్షన్లో మాజీ మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్ పాల్గొని వధూవరులను ఆశీర్వదించడం జరిగింది ఈ కార్యక్రమంలో గౌడ సొసైటీ అధ్యక్షులు వల్లపుదాసు కృష్ణ గౌడ్ నియోజకవర్గం మైనారిటీ అధ్యక్షులు షైక్ సైదా మరియు మాజీ కౌన్సిలర్స్ జడ శ్రీనివాస్,తేజవత్ రవి నాయిక్ కంకణాల పుల్లయ్య ,నందిగామ శోంబయ్య ,బ్రమ్మరెడ్డి,రామకృష్ణ ఎస్టి సెల్ నియోజకవర్గం అధ్యక్షులు సైదులు నాయాక్ తదితరులు పాలుగొని నూతన వధూవరులను ఆశీర్వదించినారు.



## మహిళల రక్షణకు ఉన్న చట్టాలకు గురించి అవగాహన సదస్సు

**మహిళల రక్షణ గురించి జాగ్రత్తలు తెలియజేసిన ఏఎస్ఐ మణెమ్మ**

వాయిస్ టుడే ప్రతినిధి మే 24 హుస్నాబాద్ ప్రతినిధి: సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలో "ప్రభుత్వ జూనియర్ కాలేజ్ హుస్నాబాద్ అడ్వాన్స్ సప్లమెంటరీ రాయడానికి వచ్చిన విద్యార్థినీ విద్యార్థులకు మహిళల రక్షణకు ఉన్న చట్టాల గురించి, సైబర్ నేరాల గురించి, గుడ్ టచ్ బాడ్ టచ్, గంజాయి ఇతర మత్తు పదార్థాలు, ఈవిటీజింగ్ నూతన చట్టాల గురించి అవసరమైన మేరకు మాత్రమే సోషల్ మీడియా ఉపయోగించాలి, చదువుకునే సమయంలో ఎలాంటి చెడు ఆలోచనలకు తావియ్యకూడదు,గుర్తు తెలియని వ్యక్తులు ఫోన్ చేస్తే ఎలాంటి వివరాలు తెలుపవద్దు, నూతన చట్టాలు మహిళల రక్షణకు పెద్దపీట వేయడం జరిగింది,%ఎ%సైబర్ నేరాలపై జాగ్రత్తగా ఉండాలి, షీటీమ్ దాని యొక్క ప్రాముఖ్యత నిర్వహించే విధుల గురించి, ఫోక్సో చట్టాలు మరియు బాల్య వివాహాలు దాని యొక్క పరిణామాల గురించి, ఇవి టీజింగ్, గుడ్ టచ్, బాడ్ టచ్ తదితర అంశాల గురించి, సోషల్ మీడియా దాని యొక్క పరిణామాల గురించి, సైబర్ సెక్యూరిటీ, మైనర్ డ్రైవింగ్, డయల్ 100 ప్రాముఖ్యత, సమాజంలో జరుగుతున్న నేరాలు వాటి నుండి ఎలా రక్షణ పొందాలి అనే అంశాల గురించి, సెల్ఫ్ కాన్ఫిడెన్స్, సెల్ఫ్ డిఫెన్స్, మహిళల పిల్లల రక్షణకు ఉన్న చట్టాల గురించి, ఎవరైనా వేధించిన రోడ్డుపై వెళ్లేటప్పుడు అవహేలనగా మాట్లాడిన ఉద్దేశపూర్వకంగా వెంబడించిన వెంటనే డయల్ 100, లేదా సిద్దిపేట షీటీమ్ నెంబర్ 8712667434 కాల్ చేసి సమాచారం అందించాలని సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు. అవగాహన కల్పించిన హుస్నాబాద్ ఏఎస్ఐ మణెమ్మ, హుస్నాబాద్ షీటీమ్ బృందం సదయ్య, మహిళా కానిస్టేబుళ్లు ప్రశాంతి, స్వప్న, కానిస్టేబుల్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## రౌడీయిజాన్ని ఉక్కు పాదంతో అణచివేస్తాం

**స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదు దారులతో మర్యాదగా వ్యవహరించాలి**

**రామగుండం సిపి అంబర్ కిషోర్ ఝా**

సుల్తానాబాద్ పెద్దపెల్లి జిల్లా మే-23 వాయిస్ టుడే: రౌడీయిజాన్ని ఉక్కు పాదంతో అనిచివేసేందుకు కృషి చేస్తామని రామగుండం సిపి అంబర్ కిషోర్ ఝా అన్నారు. శుక్రవారం సుల్తానాబాద్ పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. స్టేషన్ పరిసరాలను, రికార్డు రూమ్ తోపాటు రిసెప్షన్ కౌంటర్ ను క్షుణ్ణంగా పరిశీలించారు. ఫిర్యాదుతో వచ్చే వారి పట్ల గౌరవంగా వ్యవహరించాలని ఫిర్యాదును స్వీకరించి ఎస్ హెచ్ ఓ కు వివరించి త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలి అన్నారు. అనంతరం మండలంలోని ఇరవై ఏడు గ్రామాలు సుల్తానాబాద్ మున్సిపాలిటీ లో ఉన్న పదిహేను వార్డుల గూర్చి ఎస్సై ని అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో ఉన్న వివాదాస్పద కాలనీలు సుభాష్ నగర్, మార్కండేయ కాలనీ., లతోపాటు గర్రెపల్లి గ్రామాల గురించి సీపీకి వివరించారు. రౌడీయిజం చేసేవారి నీ ఎట్టి పరిస్థితిలో ఉపేక్షించేది లేదని వారిపై రౌడీ సీట్లు ఓపెన్ చేయాలని సూచించారు. మండలం గురించి పూర్తిగా అవగాహన తో ఉండాలని అన్నారు. రైల్వే లైన్ జాతీయ రహదారి లపై జరిగే ప్రమాదాల గురించి అడిగి తెలుసుకున్నారు. మండలంలో పెద్ద ఎత్తున ఉన్న రైస్ మిల్లులలో చేరే వివిధ రాష్ట్రాల కార్మికుల పూర్తి సమాచారాన్ని సేకరించిన అనంతరం మిల్లులో పనికి చేర్చుకోవాలని తెలిపారు. అందరి వివరాలు స్థానిక పోలీస్ స్టేషన్ లో ఉండాలని అన్నారు. అనంతరం పరిసరాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తపరిచారు. సి పి వెంట సిఐ సుబ్బారెడ్డి. ఎస్ఐ శ్రావణ్ కుమార్. లతోపాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## రైతుల ముందుకు వ్యవసాయ శాస్త్రవేత్తలు

భీమాదేవరపల్లి,మే 23,( వాయిస్ టుడే ప్రతినిధి ) : హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం కొత్తకొండ గ్రామంలో ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం కళాశాల వరంగల్ భీమదేవరపల్లి వ్యవసాయ విస్తరణ అధికారి పద్మ ఆధ్వర్యంలో శుక్రవారం రోజున ఈ కార్యక్రమం చేపట్టడం జరిగింది. 'రైతు ముంగిట్లో శాస్త్ర వేత్తలు' శీర్షికల అనే అంశంపై రైతుల అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. డా. బి. రాజు ప్రొఫెసర్ భూసార పరీక్షలు ,యూరియాను తగ్గించి వాడటం ,నత్రజని ప్రత్యమ్యాలు ,జీవన ఎరువుల వాడకం, పచ్చి రొట్టెను ఎలా ఉపయోగించాలి అని వాటి గురించి వివరించారు. యల్. సుహాసిని అసిస్టెంట్ ప్రొఫెసర్ వరంగల్ ఉద్యానవన, వ్యవసాయ పంటలను కూడా రైతులు వేసుకోవాలని సూచించారు. మల్చింగ్, డ్రిప్పు , స్ప్రింక్లర్ , కూరగాయలకు పందిరి సాగు, పండ్ల తోటల పెంపకం , పామ్ ఆయిల్ , పండించే విధానాల గురించి రైతులకు వివరించారు.భీమదేవరపల్లి వ్యవసాయ అధికారి పద్మ మాట్లాడుతూ రైతులకు సబ్సిడీ ద్వారా జీలుగా పంటను వేసుకుని నేలను రక్షించుకోవాలని ,పి ఎస్ బి జీవన ఎరువు వాడకం రైతులు ఉపయోగించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ డాక్టర్ రాజు, అసిస్టెంట్ ప్రొఫెసర్ సుహాసిని , ఏఈఓ సుమలత , ఆర్టికల్చర్ ఆఫీసర్ సంజీవరెడ్డి, వ్యవసాయ కళాశాల విద్యార్థులు, కొత్తకొండ గ్రామ రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

